
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 5, నవంబర్ 2024 | 16 పేజీలు

## గ్రీవెన్స్ దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

# త్వరలో స్థానిక ఎన్నికల నగారా



2 లో..

**మంతనాలు జరుపుతున్న ఆశావాహులు**

**ప్రత్యేక అధికారుల పాలనలో అన్నీ కష్టాలే**

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పంచాయతీ పాలకవర్గాల కాలపరిమితి 2024 ఫిబ్రవరి నెలతోనే ముగిసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం గ్రామాల్లో ఇంఛార్జీల పాలన నడుస్తుంది. అయితే..సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన కొన్ని రోజులకే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ భవించినా.. రిజర్లేషన్ల విషయం నెలకొన్న గందరగోళంతో ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. అయితే రాష్ట్ర వ్యాప్తంగా కులగణన నిర్వహించి కొత్త రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావించారు. అయితే పలు కారణాల వల్ల కుల గణన సాధ్యపడకపోవడంతో సర్పంచ్ ఎన్నికలు కూడా ఆలస్యమవుతూ వచ్చాయి.

# ప్రత్యామ్నయ 33కేవి విద్యుత్‌ఫీడర్ ఏర్పాటు చేయాలి



# మంత్రి సీతక్క దృష్టి పెట్టాలి

ప్రభాతవార్త,కన్నాయిగూడెం : కన్నాయిగూడెం మండలంలో ప్రజలు, రైతులు, విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ సరఫరాలో సమస్యలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు.కారణం మండలనికి ప్రత్యామ్నయంగా 33కేవి విద్యుత్ ఫిడర్ లేకపోవడమే,కన్నాయిగూడెం మండలంలో మండల కేంద్రంలో ఒక సబ్‌స్టేషన్,ఏటూర్ గ్రామంలో మరో సబ్ స్టేషన్ ఉన్నాయి,కాని జిల్లా విద్యుత్ అధికారులుకాని ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కాని ఇప్పటి వరకు మండలనికి ప్రత్యామ్నయంగా...

2 లో..

**పలుమార్లు 33కేవి విద్యుత్ ఫీడర్ కొరకు సర్వేచేసిన విద్యుత్ అధికారులు, ఫలించని సర్వే**

**750విద్యుత్ స్తంభాలు,70కిలోమీటర్‌ల దూరం నుండి విద్యుత్ సరఫరా**

**చినుకు పడుతే విద్యుత్ అంతరాయం తీవ్ర మానసిక,శారిరక శ్రమలో విద్యుత్ సిబ్బంది**

**విధుల్లో విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణపాయంతో బయటపడ్డ పలు విద్యుత్ ఉద్యోగులు**

## అమ్మకిచ్చిన మాట

# ఎంబిబిఎస్‌కి బాట

**నిరుపేద ఆదివాసి విద్యార్థిని చింత రేష్మశరణ్య ఎంబీబీఎస్ చదువుకు చేయూత నిద్దాం...**

**అమ్మ కలల్ని నెరవేర్చిన చదువులమ్మకు సాయం చేద్దాం...**

**ఐటీడీఏ నుండి రేష్మశరణ్యకు ఆర్థిక చేయూతను అందించాలి...**

ములుగు జిల్లా ప్రభాతవార్త : అమ్మ లేకపోయినా... ఆత్మ స్థైర్యంతో చదివింది... అమ్మ కోరుకున్నట్లే నీట్ రాసి ఎంబీబీఎస్ లో సీట్ సాధించింది.అమ్మకే తన చదువుల విజయాన్ని అంకితమిచ్చిన చింత రేష్మశరణ్య కథ ఇది... అడుగడుగునా సమస్యలు స్వాగతం పలుకుతున్నా... తన లక్ష చేదనలో అమ్మ ఇచ్చిన మాటలో ఎంబీబీఎస్ సాధనే లక్ష్యంగా ముందడుగు వేసింది.వాడగూడెం గ్రామం, మంగపేట మండలం..



16లో..



## పంటనష్ట పరిహారంలో

# ఏవో వాటా ఎంత..?

**జిల్లా అధికారి ఆదేశాలు భేఖాతర్**

**సాక్షాత్తు జిల్లా అధికారి చెప్పినా**

**ప్రభుత్వ సాయం వివరాలు ఇవ్వని ఏవో**

**చిన్నగూడూరులో ఇష్టారీతిలో వ్యవహరిస్తున్న ఏవో**

**కార్యాలయంలో కనబడడు.. ఫొన్‌లో వినబడడు..**

**నాయకుల అండదండలతో పనిచేస్తున్న అధికారి**



2 లో..

# త్వరలో స్థానిక ఎన్నికల నగారా

మొదటిపేజీ తరువాయి

అయితే సర్పంచ్ ఎన్నికలు నెలల తరబడి ఆలస్యమవుతుండడంతో గత రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఓ దశలో ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. అయితే ఎలాగూ ఆలస్యమైంది ఇంకాస్త ఆలస్యమైనా సరే కొత్త రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ పెరిగిపోవడంతో కులగణన ప్రక్రియను వేగవంతం చేసింది ప్రభుత్వం. కుల గణన తరవాతనే పంచాయతీ ఎన్నికలకు వెళ్తామని ప్రభుత్వం నిర్ణయించుకొని ఆ మేరకు కసరత్తు చేసింది. ఈ క్రమంలోనే నవంబరు 6వ తేదీ నుంచి కుల గణనను నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఈ కుల గణన ప్రక్రియను నవంబరు 30తో పూర్తి చేసి వీలైనంత త్వరగా తుదినివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆ రిపోర్టు ఆధారంగానే స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి సర్పంచ్ ఎలక్షన్‌లను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో డిసెంబరు ఈనెల మద్యలో కానీ చివరిలో కానీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై మంత్రి పొంగులేటి ఇచ్చిన ప్రకటన ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ ఎన్నికలకు ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్న అదికార కాంగ్రెస్ పార్టీస్త భారీసంఖ్యలో తమ అనుకూల వ్యక్తులను గెలిపించుకునే వ్యూహంలో ఉంది.

**మంతనాలు జరుపుతున్న ఆశావాహులు...**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ సందడి మొదలైంది. అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం ఓటరు జాబితాల సవరణ తదితర వాటిపై దృష్టిసారించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతాయి. ఈ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నాయి. ఎన్నికల కమిషన్ ప్రకటించే గుర్తులతో బ్యాలెట్ పేపర్లు ఉపయోగించి నిర్వహిస్తారు. గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిదులతో పాటు ఈ సారి యువత ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి నుంచే సన్నాహలు చేసుకుంటున్నారు. ఆయా గ్రామాల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్న వారంతా అప్పుడే అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పోటీ చేస్తే ఎలా ఉంటుంది..? గెలుస్తామా..? లేదా..? రిజర్వేషన్ ఎలా ఉంటుంది..? తదితర అంశాలపై మద్దతు దారులతో మంతనాలు చేస్తున్నారు.

**ప్రత్యేక అధికారుల పాలనలో అన్నీ కష్టాలే...**

గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో అన్నీ కష్టాలే వచ్చిపడ్డాయి. గ్రామపంచాయతీలకు పాలక వర్గాలు లేకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రావు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంతవరకు ఒక్క పైసా కూడా నిధులను విడుదల చేయాలేదు. దీంతో గ్రామపంచాయతీలు నిధులు లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతోంది.

# అమ్మకి ఇచ్చిన మాట... ఎంబిబిఎస్ కి బాట...

మొదటిపేజీ తరువాయి

ములుగు జిల్లాకు చెందిన నిరుపేద ఆదివాసి కోయ తెగకు చెందిన చింత ముత్తయ్య, నాగలక్ష్మి(లేటు)కుమార్తె చింత రేష్మ శరణ్య ఎంబిబిఎస్ లో సీటు సాధించింది. చింత రేష్మశరణ్య చిన్నప్పటి నుండే చదువులో చాలా చురుకుగా ఉండేది... ప్రభుత్వ బడులల్లోనే చదివింది.... పెద్దయ్యాక ఏమవుతావని ఎవ్వరడిగినా నేను డాక్టర్ అవుతానని టక్కున చెప్పేది. మా అమ్మకు నేను డాక్టరవ్వడం అంటే చాలా ఇష్టం అనేది...వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చేరి... ఫీజు కట్టుకోవడానికి ఈ చదువులమ్మ ఇబ్బంది పడుతుందన్న విషయాన్ని పుల్సము రమేష్ అనే ఉపాధ్యాయుడు ద్వారా తెలుసుకున్న గొండ్వానా ఫౌండేషన్, ఆదివాసీ విద్యా సహాయకేంద్రం (AEHLC)సంయుక్తంగా సోషల్ మీడియా ద్వారా ఆదివాసి ఉద్యోగులు,ఉపాధ్యాయులు,ఉద్యమ నాయకులు ప్రజల ద్వారా 21116/-రూపాయలను విరాళాలుగా సేకరించారు. తేదీ:03 నవంబర్2024 ఆదివారం రోజున చింత శరణ్య స్వగ్రామం వాడగూడెంలో గొండ్వాన ఫౌండేషన్ సభ్యులు గౌరివేణి మల్లేశం, ఉపాధ్యాయుడు, మహాదేవపూర్ , చింత సర్వేష్ పోలీస్ డిపార్ట్మెంట్ మెంట్ ఏటూరునాగారం, కొర్నబెల్లి గణేష్ కామారం అద్వర్యంలో మంగపేట %ూాఖ% టీం గట్టిపల్లి అర్జున్, మడి సత్యం, మడి శోభన్ 21116/- రూపాయలను రేష్మశరణ్య తండ్రి చింత ముత్తయ్య సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా శరణ్యను ఘనంగా సన్మానించారు. తల్లి చింత నాగలక్ష్మి(లేటు)కోరిక ప్రకారం ఎంబీబీఎస్ సీట్ సాధించిన రేష్మశరణ్యను పలువురు గ్రామస్థులు అభినందించారు.

**నాన్నకి నేనెప్పటికీ రుణపడి ఉంటా...**

**చింత రేష్మ శరణ్య, ఎంబీబీఎస్ విద్యార్థిని, వాడగూడెం గ్రామం.**



చింత రేష్మశరణ్య మాట్లాడుతూ మా అమ్మ అంటే నాకేతో ఇష్టమని నన్ను బాగా చదువుకోవాలని ప్రోత్సహించేదని తన చిన్నతనంలోనే అనారోగ్యంతో అమ్మ చనిపోవడం నన్ను కలిచి వేసిందని మా అమ్మ లాగే ఇంకెవ్వరూ అంతుచిక్కని అనారోగ్యాలతో అర్ధంతరంగా మరణించకుండా ఉండాలంటీ నేను ఖచ్చితంగా అమ్మ కోరిక మేరకు పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీట్ సాధించాలని రాత్రి పగల్లు కష్టపడి చదివానని... మా నాన్న ఎంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ నా చదువులకు కూలి పనులు చేస్తూ చదివించారని... నాన్నకి నేనెప్పటికి రుణపడి ఉంటానని... అలాగే నా ఎంబీబీఎస్ చదువులకు ఇప్పటి వరకు సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నానని చిన్నారి శరణ్య కంటతడి పెడుతూ కృతజ్ఞతలు తెలిపారు.

**ఐటీడీఏ శరణ్యకు ఆర్థికంగా సహాయం చేయాలి.**

**చింత సర్వేశ్వరావు,కానిస్టేబుల్.**



ఇప్పుడిప్పుడే ఆదివాసీ సమాజం నుండి పట్టుదలతో చదివి ఉన్నత చదువుల్లో రానిస్తున్నారు. చదవ గలిగి ఆర్థికంగా వెనకబడి ఉన్న చింత శరణ్య లాంటి విద్యార్థులకు ఆర్థికంగా చేయూత నిస్తూ అండగా నిలబడాలి అని అందర్నీ కోరుతున్నాను. ఐటీడీఏ ఏటూరునాగారం వారు కూడా శరణ్య కు ఆర్థికంగా సహాయం చేయాలి.

**బ్యాంకు నుండి విద్య ఋణం శరణ్యకు ఇవ్వాలి.**

**కోర్నబెల్లి.గణేష్, తుడుందెబ్బ నాయకులు.**



ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన శరణ్య కు ఆర్థికంగా చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. కడు పేదరికంలో పుట్టినా...పట్టుదలతో ఎంబిబిఎస్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న శరణ్యకు బ్యాంక్ నుండి విద్యా ఋణం శరణ్యకు ఇవ్వాలి. మీ ఆమూల్యమైన సహాయాన్ని అందించాల్సిన ఫోన్ పే,గూగుల్ పే,9652307383 నంబర్ పంపవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో... గొండ్వాన ఫౌండేషన్, ఆదివాసి విద్యా సహాయ కేంద్రం(AEHLC), మంగపేట ASU సభ్యులు కొమురం.శివాజీ, చౌలం.సాయిబాబు,చౌలం.వెంకట్, కొర్స.ప్రశాంత్ గట్టిపల్లి.నానీ, బాడీష ఆది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నయ 33కేవి విద్యుత్‌ఫీడర్ ఏర్పాటు చేయాలి.. మంత్రి సీతక్క దృష్టి పెట్టాలి

మొదటిపేజీ తరువాయి

ఒక33 కేవి విద్యుత్ ఫిడర్ ఏర్పాటు చేయకపోవడం మండల ప్రజాలకు నాణ్యతమైన విద్యుత్ అందించాలనే విషయమే ప్రజాప్రతినిధులకు,ప్రభుత్వ జిల్లా,మండలపాలనఅధికారుల దృష్టిలో లేకపోవడం మండలంపై ఎంత నిర్లాక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ప్రజలే గమనించాలి.గత ఉమ్మడి మండలమైన ఏటూర్‌నాగారం,కమలపూర్‌ల నుండి 750 పైగా విద్యుత్ స్తంభలు,70 కిలోమీటర్‌ల దూరం నుండి కన్నాయి గూడెం మండలకేంద్రానికి విద్యుత్ సరఫరా జరుగుతుంది.ఈ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడితే ఏవిద్యుత్ స్థంభం వద్ద ఏసమస్య ఏర్పాడిందో విద్యుత్ సిబ్బంది త్వరగా గుర్తించే అవకాశం లేదు,విద్యుత్ అంతరాయంలో సమస్యను కనుకొనడానికి 70కిలోమిటర్‌ల సూదూరం నుండి 750 విద్యుత్ స్థంభలను పరిశీలించవలసిన అతికష్టమైన పరిస్థితి, కన్నాయిగూడెం మండల విద్యుత్ సిబ్బంది అర్ధరాత్రి,భారి వర్షల్లో తీవ్రంగా మానసికంగా,శారిరకంగా శ్రమించి మండల ప్రజలకు విద్యుత్ సరఫరా చేయ్యడంలో అత్యంత దారుణంగా కష్టపడుతున్నారు.మండల ప్రజాలకు విద్యుత్ అంతరాయం ఏర్పాడిన సమయంలో విద్యుత్ స్థంభలపై విధులు నిర్వహిస్తు సమయంలో పలువురు విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణపాయం నుండి బ్రతికి బయటపడ్డా సంఘటనలు ఉన్నాయి.దీంతో వారి కుటుంబలు ఆర్థికంగా,మానసిక సంక్షోబంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షకాలంలో గోదావరి,వరదలు,ఉదృతంగా ఉన్న సమయంలో రెండు మూడు రోజులు,కొన్ని సమయల్లో వారం రోజులు వరకు విద్యుత్ మండల కేంద్రానికి సరాఫరా కాదు,విద్యుత్ అంతరాయంలో సమస్యను కనుగొనడానికి మండల విద్యుత్ ఉద్యోగులు అత్యంత తీవ్రంగా ఎక్కువ సమయం కష్టపడవలసిన దారుణమైన దయనియ పరిస్థితి మండల విద్యుత్ శాఖలో నెలకొని ఉంది.

...దేవాదుల చొక్కరావు పంపుహౌజ్ నుండి ప్రత్యామ్నయంగా 33కేవి విద్యుత్ పిఢర్ ఏర్పాటుకు అవకాశం ఉందా

ఇప్పటివరకు 33కేవి విద్యుత్‌లైను ప్రత్యామ్నాయ ఫీడర్ ఎర్పాటు చేయాడానికి ట్రాన్స్‌కో జిల్లా అధికారులు పలు సార్లు సర్వేలు నిర్వహించినట్టు సమాచారం కాని 33 కేవి విద్యుత్ లైనును ఎర్పాటు చేయడానికి సఫలం కాలేక పోతున్నారు. కన్నాయిగూడెం మండలకేంద్రం నుండి 10కిలో మీటర్‌ల దూరంలో గుట్టలగంగారం చొక్కరావు పంపుహౌజ్ వద్ద 220కేవి సామార్థ్యం విద్యుత్‌సబ్‌స్టేషన్ ఉంది,అక్కడినుండి కన్నాయిగూడెం మండల కేంద్రానికి 33కేవి విద్యుత్‌లైన్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఫిడర్ ఏర్పాటు చేస్తే కన్నాయిగూడెం మండలంలో కరెంటు సమస్య పరిష్కరం అవుతుంది అదేవిధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడినప్పుడు ఒకటి నుండి రెండు గంటల్లో పరిష్కారం చేయవచ్చు,నాణ్యమైన విద్యుత్ మండలప్రజాలకుఅందించవచ్చు.కాబట్టి ములుగు ఎమ్మెల్యే రాష్ట పంచాయితిరాజ్,స్రీ,శిశు,సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా పాలనా అధికారి టియస్ దివాకర,విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి కన్నాయిగూడెం మండలనికి ప్రత్యామ్నయంగా 33కేవి విద్యుత్ ఫిడర్‌ను ఏర్పాటు చేసి మండలంలో నెలకొన్నావిద్యుత్ అంతరాయలసమస్యనుపరిష్క రించి నాణ్యమైన విద్యుత్‌ను మండల ప్రజలకు అందివ్వవలసిందిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# పంటనష్ట పరిహారంలో.. ఏవో వాటా ఎంత..?

**మహబూబాబాద్,నవంబర్4,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద రైతుల ఖాతాల్లోకి నగదు జమచేసింది. దీంతో చిన్నగూడూరు మండలంలోని రైతులు అవాక్కాయ్యారు. పంటనష్టం జరుగని వారిలో ఇప్పటికే కొంతమంది ఖాతాల్లోకి కూడా నగదు జమ అయినట్లు సమాచారం. సదరు వ్యవసాయశాఖ ఏవోను సంబందిత వివరాలు ఇవ్వాలని రైతులు కోరగా ఇవ్వకపోవడంతో సదరు అధికారిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఏయె గ్రామంలో ఎంత మంది రైతులు ఎంతమేర పంటనష్టం జరిగిందోనని వివరాలు అడుగగా కేవలం అంకెల రూపంలో గ్రామానికి ఇంతమంది రైతులు నష్టపోయారని చెబుతూ సదరు రైతుల పేర్లు, ఎన్ని ఎకరాలు నష్టపోయారనే వివరాలు అడిగితే నిర్లక్ష్యంగా సమాదానం చెబుతూ దాటవేసే దోరణిలో వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలతోనే ఇష్టానుసారంగా నష్టపరిహారం లిస్ట్‌లో పేర్లను చేర్చారని రైతులు ఆరోపిస్తున్నారు.

**-పంటనష్టపరిహారంలో ఏవో వాటా ఎంత..?**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేదోడుగా కొంతమెర నష్టపరిహారం చెల్లిస్తే అందులో సదరు చిన్నగూడూరు మండల వ్యవసాయ అధికారి చేతివాటం చూపించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటనష్టపోయిన రైతులను వదిలిపెట్టి పంటనష్టం జరుగని రైతుల పేర్లను బాధితుల్లో పేర్లలో చేర్చడంతో అసలైన రైతులకు ప్రభుత్వ సాయం అందలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో నేను చెప్పిందే వేదం అన్నట్టు వ్యవహరిస్తారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. పంటనష్ట పరిహారంలో ఏవో వాటా ఎంతా ఉండోచ్చోనని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

-జిల్లా అధికారి ఆదేశాలు భేఖాతర్:

చిన్నగూడూరు మండలంలో నష్టపరిహారం కింద నగదు జమ అయిన రైతుల వివరాలు అడుగగా నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడంతో రైతులు జిల్లా అధికారి వద్దకు వెళ్లారు. జిల్లా అధికారి చిన్నగూడూరు ఎవోతో ఫోన్‌లో మాట్లాడి సదరు వివరాలు ఇవ్వాలని ఆదేశాలు జారిచేశారు. కాని ఏవో మాత్రం కార్యాలయానికి వెళితే అక్కడ ఉండడు.. ఫోన్ చేస్తే కనీస స్పందన ఉండదు. మండలంలో తన ఇష్టారాజ్యాంగా వ్యవరిస్తూ జిల్లా అధికారుల ఆదేశాలను సైతం భేఖాతర్ చేస్తున్నాడు.

సదరు చిన్నగూడూరు మండల వ్యవసాయ అధికారిపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని నిజమైన రైతులకు న్యాయం చేయాలని

## అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి

*నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త*



జులై నెలలో రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి అని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నల్ల భారతి మాట్లాడుతూ 1975లో ప్రారంభమైన ఐసిడిఎస్‌లో దాదాపు 39 సంవత్సరాలుగగా చాలీచాలని గౌరవ వేతనంతో వెట్టిచాకిరి చేసి ఏప్రిల్ 1వ తేదీ నాటికి 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ను జులై 1వ తేదీ నుండి విధులు చేయకుండా ఉన్నారని వృద్ధాప్యంలో వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం టీచర్‌కి రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. వీటితో పాటు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. కమిషనర్‌ని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రమాతార, కోశాధికారి ఎం.వేదవతి, రాష్ట్ర నాయకులు జె.ఎల్లమ్మ, పి.రజిత ఉన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

*నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణానికి చెందిన బైరి శ్రీనివాస్ గౌడ్ అనే గీత కార్మికుడు దామెర చెరువు సమీపంలోని తాటి వనంలో వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ఈనెల 3న ప్రమాదవశాత్తు కింద పడగా తీవ్ర గాయలుపడినాడు. సమీపంలోని తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకట నారాయణ గౌడ్ సోమవారం గాయపడిన గీత కార్మికుడు శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన శ్రీనివాస్ గౌడ్ వివరాలను ఎక్సైజ్, బీసీ కార్పోరేషన్‌కు పంపించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలని కల్లు గీత కార్పోరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలన్నారు. గాయపడిన గీత కార్మికుడు శ్రీనివాస్ గౌడ్‌కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25వేల రూపాయలు మంజూరు చేయాలని రమేష్ గౌడ్, వెంకట్ నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ గౌడ్, కోశాధికారి కోల వెంకటేశ్వర్లు గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాముగౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, మంద రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలు సమర్ధవంతంగా నిర్వహించాలి

*నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త*

ప్రభుత్వం చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వేను సంబంధిత అధికారులు పకడ్బంధీగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వేను సమగ్రంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులో సర్వేను పూర్తి చేయాలని కోరారు. ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో రామ్మోహన్, విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

*ఐనవోలు,నవంబర్04,ప్రభాతవార్త*

కక్కిరాలపల్లి గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై పస్తం శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పేకాట స్దావరంపై దాడులు నిర్వహించారు. దాడిలో పట్టుబడిన నలుగురు వ్యక్తుల నుండి రూ.1910 నగదు, మూడు సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, కానిస్టేబుల్స్ మేర శ్రీనివాస్, కుమార్ తదితరులు ఉన్నారు.

## రాష్ట ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలి

**-పత్తి పంటకు మద్దతు ధరతో పాటు**

**క్వింటాకు రూ.475 బోనస్ చెల్లించాలి**

*నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభ్రాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని పత్తి పంటకు మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.475 బోనస్ చెల్లించాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి అన్నారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో వర్షాల వలన పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని, జాతీయ విపత్తు కింద ప్రకటించి పత్తి రైతును ఆదుకోవాన్నారు. ఈ ఏడాది పత్తి పంట 70 శాతం దిగుబడి తగ్గిందన్నారు. ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదన్నారు. రైతు పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోవడం జరిగింది వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని, సిసిఐ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు, దళారులు రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా ఉండడం వలన పత్తిలో తేమ శాతం పెరిగిందని వ్యాపారస్తులు పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నస్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి పత్తి పంటకు బోనస్ ఎగవేయడం జరిగిందని, అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం సన్నడవ్లకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని దొడ్డు వడ్లు పండించిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు, రుణమాఫీని పూర్తి చేయలేదు, రైతు పండించిన పంటలకు బోనస్ ఇవ్వలేదు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు, రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదన్నారు. భవిష్యత్తులో రైతు ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియజేసినప్పటికి ఎలాంటి స్పందన లేదన్నారు. వ్యవసాయ అధికారులు గెలిచిన ప్రజాప్రతినిధులు, రైతులు ఆవేదనను అర్ధం చేసుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, మాజీ వైస్ ఎంపిపి గందె శ్రీనివాస్‌గుప్తా, క్లస్టర్ ఇంచార్జి మామిండ్ల మోహన్‌రెడ్డి, ఊరటి అమరేందర్‌తో పాటు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

*నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త*

పట్టణంలో పారిశుద్ధ్య నిర్మూళన పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పారిశుద్ధ్య కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడిక్కడ చెత్తా చెదారం పేరుకుపోయిందని పారిశుద్ధ్య కార్మికుల నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న 24 వార్డులలో ఎప్పటికప్పుడు చెత్త తొలగింపు, మురికి కాల్వల శుభ్రంతో పాటు దోమల నివారణ చేపట్టాలన్నారు. అల్లాటప్పాగా విధులు నిర్వహిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విధుల్లో అలసత్వం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

*నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త*




వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో నల్లబెల్లి మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికలు మూడుచెక్కలపల్లి విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు బీ.దేవీలాల్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలను సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. అండర్ 17 సంవత్సరాల విభాగంలో కబడ్డీ బి.నాగేశ్వరి, వాలిబాల్ బి.రాజేశ్వరి, లాంగ్‌జంప్‌లో ఎం.రాజేశ్వరి, 14 సంవత్సరాల విభాగంలో కే.శృతి, కబడ్డీ ఎం.మీనాక్షిలు ప్రతిభ కనరబ్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు, ఈ నెల 5వ తేది నుంచి 7వ తేది వరకు ఆదిలాబాద్ జిల్లాలో ఊట్నూరు ఐటీడీఏలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## మృతునికి కుటుంబానికి ఆర్థికసహాయాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు

*నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త*



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందిచారు. మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొచ్చు మొగిళి తండ్రి ఉప్పలయ్య మృతిచెందగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి నల్లబెల్లి మండల కానంరగెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూరబోయిన రాంబాబు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, మాజీ విద్యా కమిటి చైర్మన్ కోడూరు రాయసాబ్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మెరుగు శివ, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దండెం రాజేష్, నాయకులు చిందం కుమారస్వామి, అడప సాంబమూర్తి, శ్రీపతి యుగేందర్, మురారి లింగమూర్తి, శ్రీపతి కుమారస్వామి, ఇట్టబోయిన కోటి, గడిదాసి రంజిత్, గడ్డ మొగిళి, మామిడి నరేష్, శనిగరం సందీప్, బొచ్చు శ్రీకాంత్, చొలపాక సాంబయ్య, అనిల్ పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, నవంబర్ 4, ప్రభాతవార్త*



నెక్కొండ మండల కేంద్రంలో భవాని కాటన్ జిన్నింగ్ మిల్లులో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రాంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు దళారు వ్యవస్థ నుండి కాపాడేందుకే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సీసీఐ వారు కానీ మరి ఎవరైనా రైతులకు నష్టం వాటిల్లే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమానికి పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కున్సోతు నైజాం, రావుల మైపాల్‌రెడ్డి, బొమ్మరబోయిన రమేష్, జమ్ముల సోమయ్య, దూదిమెట్ల కొమురయ్య, కొత్తపల్లి రత్నం, దొడ్డ విజయ్, తాల్లూరి నరసింహస్వామి, మార్కెట్ కార్యదర్శి కృష్ణమోహన్ నాయకులు రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు, కేవీ సుబ్బారెడ్డి, సాయి, కృష్ణ, సింగం ప్రశాంత్, భానుప్రకాష్ పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-శ్రీ మురగన్ కాటన్ ఇండస్ట్రీ ప్రారంభం

-సీసీఐ కొనుగోళ్ల ప్రారంభం

-ఇండస్ట్రీల ఏర్పాటు కోసం

వ్యాపారస్తులు ముందుకు రావాలి

*చిట్యాల, నవంబర్ 4, ప్రభాతవార్త*

పత్తి కొనుగోళ్లలో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి, ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధరలను పొందాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రం శివారులో నిర్మించిన శ్రీ మురగన్ కాటన్ ఇండస్ట్రీని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆంజనేయ కాటన్ ఇండస్ట్రీ, శ్రీమురుగన్ కాటన్ ఇండస్ట్రీలలో సిసిఐ పత్తి కొనుగోలును ప్రారంభించారు. అనంతరం శ్రీ మురుగన్ వాటర్ ఇండస్ట్రీలో మార్కెట్ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఇండస్ట్రీల ఏర్పాటు కోసం వ్యాపారస్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకు



ప్రభుత్వపరంగా ప్రోత్సాహాన్ని అందిస్తామని చెప్పారు. రైతుల ఉత్పత్తుల విషయంలో రాజకీయాలు జోక్యం చేసుకోరాదని అన్నారు. రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. రైతులను రుణ విముక్తి చేసేందుకు ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని, రూ. 19 లక్షల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను విజయవంతంగా పూర్తి చేసి, దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ ప్రకటించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. రైతాంగానికి తాగు, సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందేలా, సంక్షేమ పథకాలను రూపొందించి, అందించడం జరుగుతుందని తెలిపారు. కాకతీయ కాటన్ మిల్లు యజమాని రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేసి, డబ్బులు చెల్లించకుండా వెళ్లారని, రైతులు తమ డబ్బులు ఇప్పించేందుకు కృషి చేస్తాననీ పేర్కొన్నారు. రైతులు చిల్లర వ్యాపారస్తులకు ఉత్పత్తులను విక్రయించరాదని, నేరుగా మార్కెట్‌కు తీసుకొచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. సమావేశంలో భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, డిసిసిబి డైరెక్టర్ నర్సింగరావు, డిఓఎంఎస్ సత్యనారాయణ రావు, మాజీ జెడ్పిటిసిలు పులి తిరుపతిరెడ్డి, ఒరం సమ్మయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, టేకుమట్ల, చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్, గూట్ల తిరుపతి, సీసీఐ అధికారి పట్టాభిరామయ్య, ఇండస్ట్రీల యజమానులు ఆకుల రాజయ్య, భాస్కర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా మండల నాయకులు చిలుకల రాజకొమురయ్య, గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, లక్ష్మణ్, కుమార్, కొక్కుల సదానందం, పుల్లూరి సతీష్, దొడ్డి కిష్టయ్య, రాజమౌళి, కొమురయ్య, మార్కెట్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## గోరికొత్తపల్లి మండల అధ్యక్షునిగా ఎంఎ హమీద్

-నియామక పత్రాన్ని అందజేసిన గండ్ర దంపతులు



*రేగొండ, నవంబర్ 4, ప్రభాతవార్త*

నూతన గోరికొత్తపల్లి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎమ్ఎ హమీద్ నియామ కమయ్యారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి, భూపాలపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి నూతన కమటీని ప్రకటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కానుగంటీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాశెట్టి మోహన్ రావు, రేగుల మహేందర్, జూపాక దాసు, కున్నూరు సదానందం, ప్రధాన కార్యదర్శులు ఓన్నాల శంకర్, మార్క కమలాకర్, కోశాధికారి మేకల సాంబయ్య, సభ్యులు గుంటుక లక్ష్మీకాంతం, జువ్వాజి తిరుపతి, బమ్మ ఎల్లస్వామి, పనశ రాంబాబు, మండల యూత్ అధ్యక్షుడు పకిడే కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు కొట్టే రమేష్, భాషబోయిన రాకేష్, యాట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి బండారి తిరుపతి, కార్యదర్శి కర్రే రాకేష్, కోశాధికారి అక్కల రాహుల్, నియమితులయ్యారు. అనంతరం కమిటీ సభ్యులకు, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, భూపాలపల్లి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి వారికి నియామక పత్రాలు అందించారు. నూతనంగా ఎన్నికైనా మండల అధ్యక్షుడు ఎంఎ హమీద్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని నాయకులను కలుపుకొని పార్టీ కార్యకలాపాలు చేపడతారని అన్నారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి, జిల్లా నాయకులకు, మండల నాయకులకు ఎంఎ హమీద్ కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాంబారి సాయికుమార్, నాయకులు పాల్గొన్నారు.

## సంవత్సరీకంలో పాల్గొన్న మాజీ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్

*రేగొండ, నవంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని రంగయ్యపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పుల్లూరు బాబురావు నివాసంలో జరిగిన వరి మాతృమూర్తి సంవత్సరికం కార్యక్రమంలో సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ చైర్మన్ సాంబారి సమ్మరావు పాల్గొన్నారు. బాబురావు మాతృమూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరమ పవిత్రం కార్తీక మాసం

-అడిషినల్ కలెక్టర్ విజయలక్ష్మి

-స్వామివారికి రుద్రాభిషేకాలు, దీప దానాలు

-ఆలయానికి పోటెత్తిన భక్తులు

*గణపురం, నవంబర్ 4, ప్రభాతవార్త*



కార్తీక మాసం నెల రోజులు ఎంతో పవిత్ర దినాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా మొదటి సోమవారం ఆమె స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి నందీశ్వరునికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలతో కలిసి దీప దానాలు చేశారు. కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో ఉదయం నుండే ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం రద్దీగా మారింది. క్యూలైన్‌లో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అడిషినల్ కలెక్టర్ విజయలక్ష్మిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఎంపీడీవో ఎల్ భాస్కర్ పంచాయతి కార్యదర్శి తమ ఉమ్మల్ల విజేందర్ పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అండర్ 14 కబడ్డీలో ఎంపికైన శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు

*గణపురం, నవంబర్ 4, ప్రభాతవార్త*



గణపురం మండలంలోని బస్వరాజుపల్లిలోని శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు ఉమ్మడి జిల్లా అండర్ 14 కబడ్డీలో ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్‌ఐ అండర్ 14 బాలుర విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి నల్లెల సిద్దు, అంబటి జస్వంత్, ఇజ్జీగిరి వంశీ ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.




## కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-49 మంది లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

*చిట్యాల, నవంబర్ 4, ప్రభాతవార్త*



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం నిరుపేద కుటుంబాలకు వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో తాహసిల్దార్ హేమ ఆధ్వర్యంలో 49 మంది లబ్దిదారులకు సోమవారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలో జన్మించిన ఆడపిల్లలకు సీఎం రేవంత్ రెడ్డి మేనమామలా ఆదుకుంటూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ. లక్ష116లను అందించి, ఆదుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వివాహ సమయంలో ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తూ ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. పైసా ఖర్చు లేకుండా లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీఓ రామకృష్ణ, ఆర్ఐ రాజు, ఏపీఎం మంజుల, తహసిల్దార్, పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేసిన ఎస్ఐ అశోక్

*గణపురం, నవంబర్ 4, ప్రభాతవార్త*



గణపురం మండలంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ఎస్సై రేఖ అశోక్ సోమవారం పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. మండలం బుద్దారం గ్రామానికి చెందిన పంది కృష్ణాకర్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం దగ్గరలో పని చేస్తున్న సమయంలో తనకు చెందిన రెడీమీ 12 మొబైల్ ఫోనును దొంగలు దొంగిలించగ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ గుర్తించారు. చెల్పూర్ గ్రామానికి చెందిన జక్కు శ్రీనివాస్ మేడారం జాతరలో తన మొబైల్ వివో పోడగొట్టుకొని గణపురం పిఎస్‌లో దరఖాస్తు ఇవ్వగా మొబైల్ ఫోనును గుర్తించి జక్కు శ్రీనివాస్‌కి అప్పగించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ యాకేష్ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలి

-సీఐ మల్లేష్

*చిట్యాల, నవంబర్ 4, ప్రభాతవార్త*



ప్రతిరోజు చిట్యాల సర్కిల్ పరిధిలోని పోలీసులు వాహనాలు తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లను ముమ్మరం చేయాలని సీఐ మల్లేష్ అన్నారు. సర్కిల్ పరిధిలోని చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల ఎస్సైలతో పాటు, సిబ్బందిచే మండల కేంద్రంలోని శివాజీ సెంటర్ వద్ద సోమవారం రాత్రి నాకాబంది నిర్వహించారు. తొలుత పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల తనిఖీ, డ్రంక్ అండన డ్రైవ్‌లపై అవగాహన కల్పించారు. అనంతరం శివాజీ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టి ధృవీకరణ పత్రాలు లేని 10ద్విచక్ర వాహనాలకు చలానాలు విధించి, ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో చిట్యాల, మొగుళ్ళపల్లి ఎస్సైలు శ్రావణ్ కుమార్, సెకండ్ ఎస్ఐ శాఖాన్, అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# దళితబంధు రెండో విడత నిధుల విడుదలకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలి

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కోరిన**

**దళితబంధు జిల్లా అధ్యక్షులు ఏకు.కార్తీక్**

*పరకాల, ప్రభాతవార్త, నవంబరు 04:*

దళితబంధు రెండో విడత లబ్ధిదారులు ఖాతాలలో ఉన్న నిధులను విడుదల చేయాలని, దానికి అనుగుణంగా ప్రతిపక్ష పార్టీలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కోరినట్లు దళితబంధు జిల్లా అధ్యక్షులు ఏకు కార్తీక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసి దళితబంధు రెండోవిడత లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ 1100 మంది లబ్ధిదారుల కుటుంబాలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో అన్ని పార్టీలను కలుపుకొని దళితబంధు సాధన సమితి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలాగా చేయాలని కోరినట్లు తెలిపారు. దానికి అనుగుణంగా మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మీకు న్యాయం



జరిగేలా మీ వెంట ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అకౌంట్‌లో ఉన్న నిధులను వారి ఖాతాలలో వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో దళితుల శక్తి ఏంటో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నుండి బొచ్చు వాసు, నడికూడ మండలం నుండి చక్రపాణి, ఆత్మకూరు నుంచి రాజు, రమేష్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**- నెలలు గడిచినా పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు**

*శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 04:*

శాయంపేట మండలంలోని గ్రామాలకు ఇంటింటికీ మిషన్ భగీరథ తాగునీరును పైపులైన్ ద్వారా అందించేందుకు గత ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి తాగునీటిని అందించారు. ఆ పైపులైన్లు ధ్వంసమై నీరు లీకేజీ అయి వృధాగా పోతున్నా మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజల ఉండి పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శాయంపేట మండలం తహారాపూర్ గ్రామం నుండి పరకాల వెళ్లే గుట్టల సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో నీరు వృధాగా రోడ్డుపై ఏరులై పారుతోంది. నీటితో అస్థవ్యస్తమైన రహదారులపై ప్రయాణించాలంటే ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాహనదారులకు యమపాశంగా మారింది. జాతీయ ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. మిషన్ భగీరథ నీరు లీకై నెలల తరబడి రోడ్డుపై ఏరులైపారుతున్న సంబందిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. భూపాలపల్లి, పరకాల ప్రజలు హన్మకొండ, హైదరాబాద్ వెళ్లాలంటే ఇదే ప్రదాన రహరి కావడంతో వాహనాలు పెద్ద ఎక్కువ సంఖ్యలో ఈ రహదారి దాటి వెళ్లాల్సి వుంది. భూపాలపల్లి సింగరేణి నుంచి బొగ్గు లారీలు, కాళేశ్వరం నుంచి ఇసుక లారీలు సైతం పెద్ద సంఖ్యలో ఇటువైపు నుంచే వెళ్తాయి. గుట్టల మధ్యలో



ఉన్న ఈ రహదారిపై ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణ నష్టాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. దీనికి తోడు రహదారిపై నీరు చేరడంతో ఇటువైపు నుంచి ప్రయాణించాలంటే ప్రయాణికులు భయాందోళనలకు గురికావలసిన పరిస్థితి నెలకొంది. వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. మండలంలోని పలు గ్రామాలకు ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రజాసంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జాతీయ ప్రధాన రహదారి వెంట వెళ్తున్నా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు, వాహనదారులు మండిపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు నీరు లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తాం

## -ఆకుల రాజేందర్

*ప్రభాతవార్త- సుబేదారి:*

పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా అద్యక్షులు ఆకుల రాజేందర్‌ను, టిఎన్‌జీవోస్ జిల్లా కార్యవర్గాన్ని కలెక్టరేట్‌లోని టిఎన్‌జీఓస్ భవన్‌లో జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరంలో జిల్లా నుంచి అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రటరీగా బి.వెంకన్న, కార్యవర్గ సభ్యుడుగా అర్షం శ్రీనులు ఎన్నిక అయిన సందర్భంగా వారిని ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫోరంలో జిల్లాకు అత్యధిక పదువులు వచ్చేలా కృషి చేసిన జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్‌ను ంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి సమస్యలు అయిన సరే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అందరికీ అనునిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు పోలు రాజు, ఐనవోలు ఎమ్‌పివో గోపు రఘుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, రాష్ట్ర నేత శ్యామ్‌సుందర్, మోయిజ్ లక్ష్మిప్రసాద్, పంచాయతీ కార్యదర్శుల జిల్లా నేతలు అశోక్, నరేష్, రవీందర్, కిషోర్, వేణుమాధవ్, భీమ్‌రాజ్, శివకృష్ణ, యాదగిరి, రవి, తిరుపతిలతో పాటుగా జిల్లా టిఎన్‌జీవోస్ నేతలు రాజేష్‌ఖాన్నా, రామ్‌ప్రసాద్, శ్రీనివాస్, రాజీవ్, పైడి రాజ, ఎర్ర ప్రగడ, శివ, మిస్బా తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ డిపార్మెంట్ హన్మకొండ జిల్లా కన్వీనర్‌గా కేతిడి దీపక్ రెడ్డి

*ప్రభాతవార్త-సుబేదారి:*

హన్మకొండ 59వ డివిజన్‌కె చెందిన కేతిడి దీపక్ రెడ్డిని టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ డిపార్మెంట్ హన్మకొండ జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ డిపార్మెంట్ చైర్మన్‌గా సామా రాం మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకపు పత్రాన్ని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తున్న నన్ను నా సేవలు గుర్తించి



నన్ను టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ డిపార్మెంట్ హన్మకొండ జిల్లా కన్వీనర్‌గా నియమించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ల నాయకత్వములో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం నా వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. ఈ సందర్భంగా కేతిడి దీపక్ రెడ్డి మాట్లాడుతూ హన్మకొండ జిల్లా కన్వీనర్‌గా నియమించనందుకు మరియు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి, టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ డిపార్మెంట్ చైర్మన్ సామా రాంమోహన్ రెడ్డికి, టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ సెక్రెటరీ గీత అయినాలకి మరియు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భూమిని కబ్జా చేసిన క్రషర్ యజమాని

**- అడిగితే బెధిరిస్తున్న వైనం**

**- లీజు తీసుకున్నది ఒకరు.. పట్టా చేసుకుంది మరొకరు**

**- అక్రమ పట్టాపై తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించి బాధిత కుటుంబం**

*శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 04:*



శాయంపేట మండలంలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన రాయిని ప్రసన్నకుమార్ 1 ఎకరం 14 గుంటల భూమిని ఈఆర్ఆర్ క్రషర్ యజమాని అక్రమంగా పట్టా చేసుకున్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గోవిందాపూర్ రైతులంతా కలిసి ఈఆర్ఆర్ క్రషర్‌కు వెళ్లే దారికి చెట్టుకొమ్మలు అడ్డుగా పెట్టి ధర్నా నిర్వహించారు. గోవిందాపూర్ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 638లో ఒక ఎకరం 14 గుంటల భూమిని గండ్ర భూపాల్‌రెడ్డికి 2019లో లీజుకు ఇచ్చామని, మా భూమి పక్కనే ఉన్న క్రషర్ యజమాని ఎర్రబెల్లి రవీందర్‌రావు మా భూమిని అక్రమంగా పట్టా చేసుకుని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ బెధిరింపులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మా భూమిని ఈఆర్ఆర్ క్రషర్ యజమాని అక్రమంగా పట్టా చేసుకున్నాడని మా భూమి మాకు పట్టా చేయాలని దరఖాస్తు చేసినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. అక్రమంగా పట్టా చేసుకున్న ఈఆర్ఆర్ క్రషర్ యజమానిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోవిందాపూర్ గ్రామస్తులు, రైతులు బాధితుడు ప్రసన్నకుమార్‌కు మద్దతుగా ధర్నా నిర్వహించారు.

# కలెక్టరేట్‌లో ప్రజావాణి

*ప్రభాతవార్త-సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై వినతిపత్రాలను అందజేయగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన ఫిర్యాదులను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో 73 దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సర్పంచులను తప్పుదారి పట్టిస్తున్న హరీష్ రావు

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముశినపల్లి కుమార్ గౌడ్



**ములుగు, నవంబర్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచులను బిఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు రెచ్చగొడుతూ వారిని తప్పుదోవ పట్టిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి, ఇంచర్ల గ్రామ మాజీ సర్పంచ్ ముషినపల్లి కుమార్ గౌడ్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ, ఇటీవల ప్రతిపక్షాలు చేస్తున్న చిల్లర పనులను ఉటంకిస్తూ ప్రతిపక్ష నాయకులను రాష్ట్ర అభివృద్ధి నిరోధక శక్తులుగా అభివర్ణించారు. కేసిఆర్, కేటిఆర్ లాంటి దోపిడి దొరల ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఎంత నరకం అనుభవించారో అటెండర్ స్థాయి నుండి ఐఎఎస్ అధికారి వరకు ఎంతటి మానసిక క్షోభకు గురి అయ్యారో ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. తగిన బుద్ధి చెప్పి పక్కన పెట్టిన సరే నవ్విపోదురు గాక నాకేమి సిగ్గు అన్నట్లు కపట నాటకాలకు తెర తీస్తున్నారని తెలిపారు. ఎవరినైతే దోపిడి చేశారో వారి పక్షాన పోరాటం చేస్తున్నట్లు నటిస్తూ ఇంకా వారి మోసపూరిత మైన పన్నాగాలను ఆపట్లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతో ప్రాణాలు పోయేలా విద్యార్థులను, యువకులను రెచ్చగొట్టిన హరీష్ రావు బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అధిక వడ్డీకి ఫైనాన్స్‌ల్లో అప్పులు తెచ్చి నష్టపోగా అప్పుడు పట్టని వారి ఇబ్బందులు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా అని అన్నారు. ఎన్నో సార్లు శాంతియుత వాతావరణంలో ధర్నాలు నిరసనలు వ్యక్తం చేస్తే పోలీసులతో ఉక్కు పాదంతో అణిచి వేశారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో లాగా దొరల మెప్పు కోసం దొరలకు గులాంగిరి చేసే నాయకులు నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో లేరని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సుపరిపాలన అందిస్తుండటం, ములుగు నియోజకవర్గంలో నుండి ప్రజల మనిషిగా పేరొందిన మంత్రి సీతక్క ప్రజలకు సుపరిపాలన అందించడంలో తనవంతు సహకారం చేస్తూ దూసుకుపోతుందని, ఈ విషయం సర్పంచులు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు మహిళలు అనిన రంగాలలో పనిచేస్తున్న అన్ని వర్గాల ప్రజలందరూ గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కులగణనలో ప్రభుత్వం ప్రజలకు వచ్చిన హామీలపై ప్రశ్న పెట్టండి

రెడ్కో మాజీ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి



**ములుగు, నవంబర్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఆస్తులు, రాజకీయం తో పాటు మీ ప్రభుత్వం తో వాళ్ల కొచ్చిన సమస్యలపై కూడా ఓ ప్రశ్న పెట్టండని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్, రెడ్కో చైర్మన్ మాజీ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంబరాలకు సిద్ధమవుతుందని, మంచిదే కానీ దానికంటే ముందు ఒక చిన్న పనిచేయాలని, కుల గణన చేస్తామని ప్రకటించారని, ఆ కులగణనలో ఉన్న 75 ప్రశ్నలకు మరో ప్రశ్న కూడా జోడించాలని అన్నారు. ప్రజల ఆస్తులు, రాజకీయ నేపథ్యం, ఏ పార్టీకి మద్దతిస్తున్నారనే చాలా వివరాలు అడిగారని, వాటితో పాటు, ఈ పదకొండేళ్ల నెలల్లో వాళ్లు ఎదుర్కొన్న ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూడా ఓ ప్రశ్న అందులో చేర్చాలని, ప్రజల అభిప్రాయం తీసుకుని, వాళ్లు అంతా బాగుందని చెబితే అప్పుడు సంబరాలు చేసుకోవాలని అంతేకాదు. 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రైతులు పండించిన పంటలన్నింటికి రూ. 500 లు బోనస్ ఇస్తున్నామని బీ జాతీయ కాంగ్రెస్ ఎక్స్ హ్యాండిల్ లో మహారాష్ట్ర ఎన్నికల కోసం ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తీసుకెళ్లండని, పత్తికి ఎంత ధర చెల్లిస్తుందని, వరి ధాన్యానికి ఎంత ధర ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మద్దతు ధర మీద నిజంగానే రూ. 500 బోనస్ ఇస్తున్నారా అనేది అడిగి తెలుసుకోండని, నిజంగానే రూ. 500 లు బోనస్ ఇస్తే సంబరాలు చేసుకోవాలని ఆయన సూచించాడు. అలాగే రుణమాఫీ గురించి కూడా అడగమని చెప్పండి. అలాగే ఓట్లప్పుడు వెళ్లినట్లే ఓ సారి అశోక్ నగర్ కు రాహుల్ గాంధీని తీసుకెళ్లండని, అక్కడున్న నిరుద్యోగులతో మాట్లాడమని చెప్పండని తెలిపారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు వచ్చాయని, నిజంగానే 50 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీనే ఇచ్చిందని చెబితే సంబరాలు చేసుకోండని అన్నారు. అలాగే మార్గమధ్యలో గురుకుల స్కూళ్లు ఉన్నాయని, వాటిలోకి రాహుల్ గాంధీని వెళ్లి ఓ సారి పిల్లలతో మాట్లాడమని చెప్పండని, నిజంగానే ఈ 11 నెలలుగా పిల్లలు సంతోషంగా ఉన్నారా ? తిండి సరిగా పెడుతున్నారా ? చదువు సరిగా చెబుతున్నారా అనేది అడగండని, అంతా బాగుంటే, అంబరాన్ని తాకేలా సంబురాలు చేసుకోండని సతీష్ రెడ్డి అన్నారు. అంతేకాక ఎన్నికలు ఉన్న రాష్ట్రాల్లో లారీల్లో తిరగడం, ఆటోలు ఎక్కడం కాదని, తెలంగాణలోని ఆటో డ్రైవర్లతో కూడా ఓ సారి మాట్లాడమని చెప్పండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక తమ బతుకులు మారాయని చెబితే మరింత ఎక్కువగా సంబరాలు చేసుకోండని ఏరువా సతీష్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరగాలంటే భయపడుతున్నారని, మీరు చేసిన తప్పుకు, ఇచ్చిన మాట తప్పినందుకు, పద్ధతిగా నడుస్తున్న వ్యవస్థలను పాడు చేసినందుకు మున్ముందు ప్రజలు తిరగబడి మిమ్మల్ని తరిమెకొట్టే ప్రమాదం కూడా ఉందని, అందుకే అనవసరపు ఆర్భాటాలకు పోకండని, డైవర్షన్ రాజకీయాలు చేయకండని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై శ్రద్ధ పెట్టండని ఆయన సూచించారు.

# ఉపాధ్యాయుడే కరాటే మాస్టర్ అయిన వేళ

-విద్యతోపాటు ఆత్మ రక్షణకి విద్యను నేర్పుతున్న ఉపాధ్యాయుడు







**-ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త(వెంకటాపురం):** పాఠాలు నేర్పే వారిని గురువు అంటారు.. పాఠాలతో పాటు జీవిత పాఠాలను బోధించే వాడిని సద్గురువు అంటారు..ఇదే కోవకు చెందిన ఒక ఉపాధ్యాయుడి గురించి పాఠకుల ముందుకు తెస్తూన్నాము ..ములుగు జిల్లా వెంకటాపురం మండలం నాయకుల గూడెం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న పసుల.సూర్యనారాయణ అనే ఉపాధ్యాయుడు వృత్తిని దైవంగా భావించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూన్నారు. క్రమం తప్పకుండ పాఠశాలకు వెళ్తూ గిరిజన,దళిత బిడ్డలకు క్రమశిక్షణ,విలువలతో కూడిన విద్యను బోధిస్తూ,వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు.కరాటే మాస్టారు గా..విద్యార్థులు విద్యలో ముందంజలో ఉండాలి అంటే వారు మానసికంగా, శారీరకంగా దృఢముగా ఉండాలి. అదే విధంగా ఆడపిల్లల పైన నిత్యం లైంగిక, భౌతిక దాడులు జరుగుతున్న నేపథ్యంలో అమ్మాయిలు తమని తాము రక్షించుకునే విధంగా విద్యతో పాటు ఆత్మ రక్షణ విద్యను ప్రతి రోజు విద్యార్థులకు నేర్పుతూ వారితో సాధన చేపిస్తూ ఉన్నటువంటి ఉపాధ్యాయుడు పసుల. సూర్యనారాయణ సేవలను విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడుతున్నారు. ఆడపిల్లకు ఆత్మరక్షణ విద్య అవసరం... పసుల.సూర్యనారాయణ, ప్రధాన ఉపాధ్యాయుడు.. చిన్న పిల్లలకు ఎక్కువ సమయం విద్యను బోధించడం వల్ల వాళ్ళు మానసికంగా కృంగిపోయే ప్రమాదం ఉంది. దీన్ని అదిగమించడానికి ప్రతి రోజు విద్యార్థులకు శారీరక వ్యాయామం అవసరం. అందుకే వారికీ మెడిటేషన్ తో పాటు ఆత్మ రక్షణ విద్య అయిన కరాటే ను కూడా సాధన చేపిస్తూ ఉన్నాను. విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు దోహద పడుతోంది అని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పసుల సూర్య నారాయణ చెప్తున్నారు. అదేవిదంగా నాతోటి ఉపాధ్యాయురాలు స్వరూప పాఠశాల సమం వంతంగా నడవడానికి నాకెంతో సహకారాన్ని అందిస్తోంది..ఎంఈఓ జి.వి.వి సత్యనారాయణ ..ప్రతి పాఠశాలలో విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి, వ్యాయామం చేయడానికి ప్రత్యేకంగా కొంత ఆట స్థలాన్ని కేటాయించడం జరిగింది. కానీ కొన్ని పాఠశాలల్లో అదనంగా స్థలాలు లేకపోవడం తో సమస్య ఉత్పన్నం అవుతోంది. అయినప్పటికీ అన్ని పాఠశాలల్లో ఇది అమలు జరిగేలాగా సాధ్యమయ్యే అంతవరకు ప్రయత్నం చేస్తాము. అదనపు కో క్యూరికలం యాక్టి విటీస్ అమలు జరిగేలా చూస్తాము..

# ములుగు వార్త

# వరికోత యంత్రాలకు నిర్ధిష్టమైన ధర నిర్ణయించాలి

-తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన కుంజ మహేష్



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) :** వరి కోత యంత్రాల ధర ఆకాశాన్ని అంటుతున్నాయని ఏఎన్ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్ అన్నారు.వరి కోత యంత్రాల ధర అధికంగా నిర్ణయించారని ఒక నిర్ధిష్టమైన ధర నిర్ణయించాలని తహసీల్దార్ లక్ష్మి రాజయ్య కు సోమవారం కలిసి మెమోరాండం ఇచ్చారు. వరి కోత మిషన్స్ ధర అధికంగా ఉండడం కారణంగా రైతులకు భారం అవుతోందని మెమోరాండంలో పేర్కొన్నారు.ప్రస్తుతం ఎకరానికి 2600 వందలు రూపాయలు టైర్ల మిషన్ కి, చైన్ మిషన్ కి గంటకు 3500 వందల రూపాయలు తీసుకుంటున్నారని తహసీల్దార్ కు తెలిపారు. మంగపేట, ఏటూరునాగారం, ఏడుల్లా భయ్యారం వంటి మండలాల్లో టైర్ల మిషన్ కి 1700 వందలు ఎకరానికి , చైన్ మిషన్ కు 2500 గంటకు ఇస్తున్నారని వివరించారు. కానీ ఇక్కడ అధికముగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. దీని వల్ల రైతులకు తలకు మించిన భారం అవుతోందని అన్నారు. వరి కోత యంత్రాలకు సంబందించిన యజమానులను పిలిచి వారితో చర్చించి రైతులకు అందుబాటులో ఉండే ఒక నిర్ధిష్టమైన ధరను నిర్ణయించాలని తహసీల్దార్ రాజయ్య ను కోరినారు. నిర్ధిష్ట ధరను నిర్ణయించి రైతులకు న్యాయం చేయాలని కోరినారు. తహసీల్దార్ లక్ష్మి రాజయ్య స్పందిస్తూ సంబంధిత అధికారులను సమావేశపరచి ధరల విషయం పైన చర్చించి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాసం నారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు..

# ములుగు ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

ఆర్డీఓను కలిసిన కాకతీయ ఆటోయూనియన్



**ములుగు, నవంబర్ 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా నూతన ఆర్డీవోగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను కాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కారు ఓనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మేలక సంజీవ, నాయకులు మాట్ల బద్రి, భీష్మ గౌడ్, కవి రాజు, నాన్న బోయిన రాజేందర్, గాడిపల్లి హరి కిశోర్, నల్ల కొమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అధిక ధరలకు మద్యం అమ్మకాలు

స్థానికంగా ఇవ్వకుండా ఇతర గ్రామాలు, మండలాలకు మద్యం రవాణా

మద్యం ప్రియులను దోపిడి చేస్తున్న మద్యం వ్యాపారులు

అంతా సిండికేట్ అయినా మద్యం కేటుగాళ్ల వ్యవహారం

ఎక్సైజ్ అధికారులు అధిక ధరలను పట్టించుకోకపోవడం

కాటాపురం వైన్ షాప్ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు



**తాడ్వాయి, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని కాటాపురం వైన్ షాపులో యథేచ్ఛగా మద్యం అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్థానికంగా తక్కువ అమ్మడం, ఇతర గ్రామాలకు పొరుగు మండలాల నుండి బైక్‌లు, ఆటోలపై తీసుకెళ్తున్నారు. మంగపేట మండలంలో వైన్‌షాపులేదు. ఈ ఏరియా వైన్ షాపు నుండి వాహనాలపై ఇక్కడికి వచ్చి తీసుకెళ్తున్నారు. ఎంఆర్‌పి ధరలకంటే క్వాటర్ బాటిల్ మొదలు కొని ఫుల్ బాటిల్ వరకు ఏ మందు కానీ 20 నుండి రూ.30 వరకు అమ్ముతున్నారు. మద్యం ప్రియులు అడిగేందుకు ఆస్కారం లేకుండా పోతుంది. యజమానులు ఇక్కడ ఉండరు. కేవలం గుమస్తాలు మాత్రమే ఇక్కడ ఉంటారు.ఇదేమిటని నిలదీస్తే మాకు యజమానులు చెప్పిన విధంగా అమ్ముతున్నామని గుమస్తాలు చెబుతున్నారు. అధిక ధరలకు అమ్ముతూ మద్యం ప్రియులను దోపిడి చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. లిక్కర్ గాని, ఓసి, ఐబి ,రూపాయలు ఒక బాటిల్ వరకే ఎంఆర్‌పి ధరలకు ఇస్తున్నారు. అంతకంటే ఎక్కువ అడిగితే రేటు పెంచి అమ్ముతున్నారు. మూడు లేక నాలుగు తీసుకుంటే ఎంఆర్‌పి ధరలకు ఇవ్వడం లేదు. ఇదేమిటని నిలదీస్తే తామేమి చేసేది లేదని అంటున్నారు. యదేచ్ఛగా అడ్డూ అదుపు లేకుండా అధిక ధరలకు అమ్ముతున్న కాటాపురం వైన్ షాపు అమ్మకాల ధరలను నియంత్రించడంలో ఎక్సైజ్ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. ప్రతి నె ల వారి వాటా ధనం, పండుగల మామూల్లు, షాపుల యజమానులు ముట్టజెబుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. లేదంటే అధిక ధరలకు మద్యం అమ్ముతూ దోపిడి చేసే విషయం ములుగు ఎక్సైజ్ అ ధికారులకు తెలియకుండా ఉండదని అంటున్నారు. పర్సంటేజ్‌ల మత్తులో మునిగి తేలుతూ పట్టించుకోవడం లేదు. గతంలో అప్పుడప్పుడూ వస్తూ షాపులను తనిఖీ చేసేవారు. అధిక ధరలకు అమ్మకాలు జరిపితే పట్టుకునేవారు. ఇప్పుడయితే ఎక్సైజ్ అధికారులు షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదు. పోలీస్ అధికారులైతే కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకు అన్న చందంగా ఉన్నారు. కేటుగాళ్లంతా సిండికేట్‌గా మారి అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తున్నారు. డిసిఎం లోడ్ వస్తే షాపు వద్ద సగం దింపుతారు. మిగతా సగాన్ని ఇతర మండలాలకు రవాణా చేస్తున్నారు. ఇప్పుడు అమ్ముతున్న మద్యం అంతా రుచి లేకుండా ఉందని, మత్తుబాగా వస్తుందని మద్యం ప్రియులు అంటున్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో పేదరిక నిర్మూలనకోసం అవగాహన సదస్సు




**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 4 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ వారి ఆర్థికసాయంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేదరిక నిర్మూలనకోసం మిసన్ సారథ్యంలో స్మైల్ ప్రాజెక్టు సర్వే కార్యక్రమం సోమవారం ఆర్ట్స్ కాలేజీలోని సోషల్ వర్క్ విభగం వారితో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. సామాజిక శాస్త్ర విభాగం అధ్యక్షులు ప్రొ.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సర్వే కార్యక్రమం ద్వారా యాచక వృత్తిలో ఉన్నటువంటి పేదల వివరాలు, స్థితిగతులు తెలియడమే కాకుండా వారికి ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం కల్పించుట సులభతరమవుతుందని తెలియచేశారు. సంస్థ అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ సర్వేలో గుర్తించిన యాచక వృత్తిలో ఉన్నటువంటి పేదలకు ఉచిత భోజనం, వసతి కల్పించి ఆసక్తి ఉన్నవారికి వివిధ ఉపాధులలో శిక్షణ కల్పించి జీవనోపాధి కల్పించుటయే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు పనిచేస్తుందని తెలియచేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.పుల్లారమేష్, ఎమ్మెస్ డబ్ల్యు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నిబంధలనకు విరుద్ధంగా అంగన్వాడీ టీచర్ల బదిలీలు

-బదిలీలను వెంటనే రద్దు చేయాలి

-టీచర్ గో బ్యాంక్ అంటూ అంగన్వాడీ కేంద్రానికి తాళాలు వేసిన గ్రామస్తులు



**ఏటూరు నాగారం రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా అంగన్వాడీ టీచర్ల బదిలీలు చేయడం జరిగిందని బదిలీలను వెంటనే రద్దు చేయాలని మండలంలోని బుటారం, మానసపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు డిమాండ్ చేశారు. రంగాపురం, పాప్కాపూర్ గ్రామాలకు చెందిన అంగన్వాడీ సెంటర్‌కి చెందిన టీచర్లు బదిలీ చేయించుకొని ఏటూరు నాగారం లోని బూటారం, మనసపల్లి గ్రామాల్లో ఖాళీగా ఉన్న సెంటర్లలో బదిలీపై వచ్చి జాయిన్ అయ్యారు. సోమవారం విషయం తెలుసుకున్న ఆయా గ్రామాల ప్రజలు అంగన్వాడీ కేంద్రంకు చేరుకొని అక్రమంగా తమ గ్రామాలకు బదిలీపై వచ్చిన వారిని గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ అంగన్వాడీ కేంద్రం నుండి బయటకు పంపించి కేంద్రంకు తాళాలు వేసి తమ నిరసన కార్యక్రమం తెలిపారు. తమ గ్రామాలలో ఖాళీ ఏర్పడి స్థానిక గ్రామాలలోని కోడళ్లు అర్హులు ఉన్నప్పటికి కొత్త వారిని ఉద్యోగ నోటిపికేషన్ ద్వారా భర్తీ చేయకుండా బదిలీ చేయడం ఎంటనీ ప్రశ్నించారు. గ్రామాలలోని ఎస్సీ, ఎస్సీ రిజర్వేషన్‌లు కేటాయించడం జరిగిన ప్రాంతంలో బీసీ వారిని బదిలీ చేయడం సరికాదు అంటూ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి బదిలీ విషయం చాలా గొడవలు జరుగుతున్నాయి. ఇందుకు ఉదాహరణ బూటారం, అంగన్వాడీ సెంటర్‌కు తాళాలు వేసిన సంఘటన చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఏటూరు నాగారం మనసపల్లిలో ఎస్సీ జనాభా 100 శాతం, పోస్ట్ ఉన్న చోట బీసీ వారికి పోస్ట్ బదిలీ పేరుతో కేటాయించడం వెనుక అంతర్యం ఏమిటి అని గ్రామాల్లో ప్రధాన చర్చ జరుగుతుంది. జిల్లా స్థాయి లెవల్ పోస్ట్ కాదు ఎందుకు అధికారులు నిబంధనలు పాటించడం లేదు అంటూ విమర్శలు ఎదుర్కొంటున్నారు. రానున్న రోజుల్లో అంగన్వాడీ ఉద్యోగ నియమకాల్లో జిల్లా స్థాయిలో నియమకాలు జరుగుతాయా? అంటూ ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోనే కదా నియమకాలు చేసేది అంటున్నారు. స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా జనభా ప్రాతిపదికపైన సంబంధిత అంగన్వాడీ సెంటర్‌కు రిజర్వేషన్ కేటాయించడం జరుగుతుంది. అక్కడ స్థానిక ఆ ఊరు కోడలు ఇట్టి ఉద్యోగాలకు అర్హులు. వీరికి పాప్కాపుర్, రంగాపురం గ్రామాలలో ఉద్యోగాలలో నియామకం ఏ విధంగా జరిపారు. అక్కడ స్థానికంగా ఆ ఊరి కోడళ్లు కాబట్టి వారు అర్హులు. కాబట్టి గతంలో వారికి ఉద్యోగ నియమకాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి నిబంధనలు ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేపట్టడం జరిగిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బదిలీలు రద్దు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అన్ని సన్నరకాల వరి ధాన్యాన్ని ఖరీదు చేయాలి

-కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలి

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



**గోవిందరావుపేట ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రకటించిన 33 రకాల సన్నధాన్యాన్ని ఎలాంటి కొత్త ఆంక్షలు లేకుండా ఖరీదు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ జిల్లా కమిట్కీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు సన్నబియ్యం ఇస్తామని, సన్నధాన్యానికి బోనస్ ఇస్తాం అన్నమాట ప్రకారం ప్రభుత్వం ఇటీవల ప్రకటించడం 33 రకాల సన్నధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ఎలాంటి కొత్త నిబంధనలు లేకుండా ఖరీదు చేయాలని అన్నారు. ప్రభుత్వ అధికారులను కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వమే మిల్లర్లతో సంబంధం లేకుండా సన్నధాన్యాన్ని ఖరీదు చేసి నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఇప్పటికే ఆలస్యంగా ఏర్పాటు చేస్తున్నారు. సన్న ధన్యం కొనుగోలు కోసం ప్రత్యేక మిషన్లను ఏర్పాటు చేసి పరిశీలించి కొంటామని చెప్పడంలో అంతర్యం ఏంటని అన్నారు. ఏదో విధంగా ధాన్యం ఖరీదు నుండి తప్పు కోవడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టుగా కనిపిస్తుందని అన్నారు. నామమాత్రంగా ఖరీదు చేసి చేతులు దులుపు కవడానికి రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోందన్నారు. ఖరీదులో ఎక్కడ తేడా వచ్చిన రైతాంగన్ని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేస్తారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం దారుణంగా వైఫల్యం చెందిందని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రతి రైతు కుటుంబాన్ని రుణ విముక్తి చేస్తామని ప్రకటించి నేడు ఆంక్షలు పరుతో రుణమాఫీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రభుత్వం అబాసు పాలైందని అన్నారు. రేషన్ కార్డు, ఇతర నిబంధనల పేరుతో లక్షల్లోపు వారికీ మరియు రెండు లక్షల పై ఉన్నవారికి రుణమాఫీ వర్తించలేదని, పై డబ్బులు చెల్లిస్తే వర్తిస్తుందంటే రైతు ఎక్కడ తెచ్చి కడతాడని రెండు లక్షలు ఇస్తే రైతు తన బాధ తాను పడ తాడని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11వ నెల గడుస్తున్న, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పార్టీ నాయకులతో నింపే ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా పని చేయవని, ఇందిరమ్మ కాంగ్రెస్ కమిటీలుగా మారతాయని అన్నారు. అఖిలపక్ష కమిటీలను ఏర్పాటు చేసి పంచాయతీ సభల ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తే అర్హులైన వారికి అసలైన వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు కాంగ్రెస్ కమిటీలుగా మారకుండా ప్రజలు జాగ్రత్త పడాలని అన్నారు. ప్రభుత్వం పోడు భూములకు ఇచ్చిన మాటనిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. ఈ కారణంగా ఈ సంవత్సరం ఎంతోమంది సకాలం లో వ్యవసాయం చేసుకోలేక రుణాలు రాక పంట వేయక నష్టపోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు భూములపై విధివిధానాలను రూపొందించి పోడు రైతాంగానికి న్యాయం చేయాలని అన్నారు. గోదావరి ప్రవహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఒక్క గ్రామంలో ఒక్క చెరువు కూడా గోదావరి జలాలతో నిండకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. ఇప్పటివరకు లక్నవరంలోకి గోదావరి జలాలు రాలేదని, మంత్రి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. మూసి నదికి ప్రక్షాళన గోదావరి జలాలను తరలిస్తామన్న ముఖ్యమంత్రి మాటల లో అర్థమేంటని, గోదావరి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పారదర్శకంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం కుటుంబాన్ని ప్రశ్నిస్తున్న ప్రశ్నలలో కుటుంబ రాజకీయ స్థితిని ప్రశ్నించడం ఏంటని అన్నారు. వారి వారి రాజకీయ జీవితం వారి వ్యక్తిగతమని ప్రభుత్వానికి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజలు చాలా తెలివైన వారిని పిచ్చి సర్వేలను తిప్పికొట్టే శక్తి వారికి ఉందని, ఇప్పటికైనా రాజకీయ స్థితిగతులు అనే ప్రశ్నను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, గ్యానం వాసు, కొప్పుల రఘుపతి, చిట్టిబాబు జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి,ఎండీ దావూద్, కుమ్మరి శ్రీను,గొంది రాజేష్, గఫూర్, చిన్న, చిరంజీవి మండల కార్య దర్శి సోమ మల్ల రెడ్డి, కడారి నాగరాజు, చంద్ర రెడ్డి, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదీపికల సమస్యలను పరిష్కరించాలి

**గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:** గ్రామదీపికలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వీవోల సంఘం జిల్లా కార్యదర్శి చింత మౌనిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా సోమవారం గ్రామదీపికల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఏపిఎం నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లేకుండా నెలనెల వేతనాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అద్యక్ష, కార్యదర్శులు అనిత, చంద్రకళ, నాయకులు తాళ్ళూరి రమా, సురేష్, అరుణ, ఉమా, స్వర్ణలత, సునీత, లత, పద్మ, తదితరులున్నారు.

# విద్యార్థుల్లో ప్రావీణ్యత పెంచనున్న ఎస్‌జిఎఫ్ క్రీడలు

## రాష్ట్రస్థాయి క్రీడల ముగింపులో ఎఎస్పీ, ఎఎంసి చైర్మన్




**కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త**

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడల వల్ల పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో క్రీడా ప్రావిణ్యత ఎంతగానో పెరుగుతుందని మహబూబాబాద్ ఎఎస్పి చెన్నయ్య, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిలు అన్నారు. కేసముద్రంలోని జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడోత్సవాలలో భాగంగా సోమవారం చివరిరోజు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తొలుత ఫైనల్ క్రీడ ఆడుతున్న క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. బాస్కెట్‌బాల్ క్రీడల్లో భాగంగా సోమవారం సెమీ ఫైనల్స్‌లో బాలికల విభాగంలో ఖమ్మం జిల్లా జట్టుపై రంగారెడ్డి జిల్లా జట్టు 15-23 స్కోరుతో విజయం సాధించగా నిజామాబాద్ జట్టుపై హైదరాబాద్ జట్టు 22-25 స్కోరుతో విజయం సాధించింది. బాలుర విభాగంలో ఖమ్మం జిల్లా జట్టుపై రంగారెడ్డి జిల్లా జట్టు, నిజామాబాద్ జట్టుపై హైదరాబాద్ జట్టు విజయం సాధించాయి. ఇక ఫైనల్‌లో బాలుర విభాగంలో హైదరాబాద్ జట్టుపై రంగాంరెడ్డి జట్టు 18-8 స్కోరుతో విజయం సాధించగా బాలికల విభాగంలో రంగారెడ్డి, హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. దీంతో ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ముగిసాయి. చివరిరోజు కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, హెచ్‌ఎం రాజు, అల్లం నాగేశ్వర్‌రావు, నరేందర్, మురళి, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్ పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు చేపట్టిన జీఎం

**భూపాలపల్లి, నవంబర్04, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా ఏనుగుల రాజేశ్వర్‌రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. మందమర్రి ఏరియాలో విధులు నిర్వహించిన రాజేశ్వర్‌రెడ్డి ప్రమోషన్‌పై భూపాలపల్లి ఏరియాకు బదిలీపై రాగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. పట్టణంలోని సుభాస్‌కాలనీ శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జీఎం కార్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటుజీఎం కవీంద్ర, సీఓఎంఓఐ బ్రాంచీ ప్రసిడెంట్, కేటికే ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, ఏజంట్ వెంకటరమణ, ఏజీఎం జోతి, ఏజీఎం రామక్రిష్ణ, డిజిఎం సివిల్ రవికుమార్, డిజిఎం రాజారావు, డివైసీఎంఓ డాక్టర్ పద్మజ, సేఫ్టీ ఆఫీసర్ జీఎల్ ప్రసాద్, కేటికే ఓసీపీ 3 మేనేజర్ భానుప్రసాద్, పర్సనల్ మేనేజర్ మారుతి, ఎస్‌ఈ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలం రామక్రిష్టాపూర్, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల్లో ఐకేపి ఆద్వర్యంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు దాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. తేమ శాతం 17కి మించకుండా చూసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి, ఏ.పి.ఎమ్ రమాదేవి, అగ్రికల్చర్ ఏ.ఈ.ఓ, సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నా..

## నడికూడ బీఆర్ఎస్ గ్రామ కమిటి అద్యక్షుడు శ్రీనివాస్

**నడికూడ, ప్రభాతవార్త:**

మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్టు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నడికూడ గ్రామ కమిటి అద్యక్షుడు నారగాని శ్రీనివాస్ తెలిపారు. నడకూడ మాజీ సర్పంచ్ రవిందర్‌రావును ముందుస్తు అరెస్టు చేయడంపై అయన ఖండించారు. గ్రామాల్లో మాజీ సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా కాంగ్రేస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందని శాంతియుత నిరసనకు వెళ్తున్న వారిని అర్థరాత్రి అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తీసుకెళ్లడం సరైంది కాదని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కోల్పోతుందని ఆయన విమర్శించారు.

# ఒకే రోజు ఐదు శివ క్షేత్రాల దర్శనభాగ్యం కల్పించిన ఆర్టీసీ

## భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు

**బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 04:**

కార్తీకమాస సందర్భంగా ఒకే రోజు ఐదు శివ క్షేత్రాలను దర్శించుకునే అవకాశం ఆర్టీసీ కల్పించిందని వరంగల్ డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు ప్రభాతవార్తకు తెలియజేశారు. ఒకే రోజు ఐదు పుణ్యక్షేత్రాలు దర్శిస్తే మంచి పుణ్య ఫలితం ఉంటుందని వేద పండితులు ఊటంకిస్తున్నారని, భక్తులకు ఈ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో కార్తీకమాసం మొత్తం నాలుగు ఆదివారాలు అనగా నవంబర్ 10వ తేదీ, నవంబర్ 17వ తేదీ, నవంబర్ 24వ, డిసెంబర్ 1వ తేదీ మొత్తం నాలుగు వారాలు ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు హనుమకొండ బస్టాండ్ నుంచి డీలక్స్ బస్సు బయల్దేరి సోమవారం ఉదయం అమరావతి చేరుకుంటుందని, అక్కడ శివక్షేత్రాన్ని దర్శించుకుని అక్కడ నుండి భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట తదితర పట్టణాలలో ఉన్న శివ క్షేత్రాల దర్శనం అనంతరం తిరిగి సోమవారం రాత్రి బయల్దేరుతుందని మరుసటి రోజు ఉదయం అనగా మంగళవారం ఉదయం ఏడు గంటలకు హనుమకొండ చేరుకుంటుందని తెలిపారు. టిక్కెట్ ధర పెద్దలకు రూ.2000, పిల్లలకు రూ.1200 రూపాయలు టికెట్‌గా నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు. సంస్థ అధికారిక వెబ్‌సైట్ అయిన డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిజిఎస్‌ఆర్‌టిసిబియుఎస్.ఇన్‌ను లేదా సమీప బస్సు రిజర్వేషన్ కేంద్రాలను సందర్శించి ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే రిజర్వేషన్ ప్రక్రియ మొదలైందని, అనేకమంది టికెట్స్ బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్‌న-1డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పదం అలవర్చుకోవాలి

## ప్రధానోపాధ్యాయులు సీహెచ్.సురేందర్

## చెకుముకి సైన్స్ సంబురాలు పోస్టర్ ఆవిష్కరణ




**పరకాల, ప్రభాతవార్త, నవంబరు 04:**

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ 2024 గోడ పత్రికను సోమవారం పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మూఢాచారాలు, అపనమ్మకాలు, సమాజ మనుగడకు నష్టం కలిగిస్తున్నాయని, ఇందుకు అనుగుణంగా విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్ పట్ల ఎక్కువగా మక్కువ చూపాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సైన్స్ అభివృద్ధి చెందవలసిన అవసరం ఉందన్నారు. సైన్స్ పట్ల అభిరుచి, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక ద్వారా 8,9,10వ తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు నవంబర్ 7 పాఠశాల స్థాయి, నవంబర్ 21 మండల స్థాయి, నవంబర్ 28 జిల్లా స్థాయి, అలాగే రాష్ట్ర స్థాయి డిసెంబర్ 14,15,16 తేదీలలో మూడు రోజుల పాటు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎండీ దావూద్, భద్రయ్య, ఓ.భాగ్యమ్మ, సుజన్‌కుమార్, డి.నాగయ్య, జి.సంజీవయ్య, పీఈడీ కరిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీఎంఅండ్‌హెచ్‌ఓను కలిసిన బీఎస్‌యూ, ఏబీఎస్‌ఎఫ్ నాయకులు

**శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 04:**



శాయంపేట ప్రాంతానికి చెందిన బీఎస్‌యూ, ఏబీఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు మంద సురేష్, నాగుల పవణ్‌కళ్యాణ్ హనుమకొండ జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్యను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్టూడెంట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ వైద్యం పేరుతో దోచుకుంటున్న ప్రైవేటు హాస్పిటల్‌లపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చూడాలని కోరారు. అనంతరం డీఎంహెచ్‌ఓకు పుష్పగుచ్ఛం అందజేశారు.

# రైస్ మిల్లర్లు లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, నవంబర్4, ప్రభాతవార్త:**

రైస్ మిల్లర్లు నిబంధనలకు లోబడి లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు రైస్‌మిల్లర్లు మిల్లులను నిర్వహించాలని, నిర్ధేశించిన ప్రకారం బ్యాంకులకు ఒప్పందాలు సమర్పించాలని, ధాన్యం దిగుమతి వివరాలను సమర్పించాలన్నారు. మిల్లర్లు ఎ, బి రిజిస్టర్లు మెయింటైన్ చేయాలని ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా సహకరించాలని కోరారు. అనంతరం మండలస్థాయిలో తహశీల్దార్లు, ఎంపిడివోలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. కేంద్రాలలో సన్నరకం, దొడ్డురకం మ్యాచ్చర్ చూసి ధాన్యం తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ప్రతి రోజు నివేదికలు సమర్పించాలన్నారు. ఎవైనా సమస్యలు వస్తే సంబందిత అధికారులకు సమాచారం అందించి పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డివో కృష్ణవేణి, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లై డియం కృష్ణవేణి, రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అంబరీష, డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్‌రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, ఆయా మండలాల తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిఫ్ట్ రిజిస్ట్రేషన్ రద్దు తండ్రికి పట్టా

**భీమదేవరపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త :**

గిఫ్ట్ రిజిస్ట్రేషన్ రద్దు చేసి తండ్రికి తాసిల్దార్ ప్రవీణ్ పట్టా అందజేశారు. సోమవారం రోజున భీమదేవరపల్లి తాసిల్దార్ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం ముస్తావాపూర్ గ్రామానికి చెందిన మద్దెల రాజకొమురయ్య మల్లమ్మ దంపతులకు ఒక కుమారుడుకి మల్లమ్మ మృతి చెందదడంతో 2018లో 4.12 గుంటల భూమిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయగా కుమారుడైన మద్దెల రవి నిర్లక్ష్యం చేయడంతో కొమురయ్య మానసిక వేదన గురై ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా గొర్రెల కాపరులు అడ్డుకొని రాజ కొమురయ్యను హుజురాబాద్ సమీపంలో ఉన్న రైస్‌మిల్లు నైట్ వాచ్మేన్‌గా పనిచేస్తూ జీవనానికి కొనసాగిస్తున్నాడని తెలిపారు. రాజ్ కొమురయ్య రెవెన్యూ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా సీనియర్ సిటిజన్ యాక్ట్ ద్వారా కొడుకు పేర ఉన్న భూమిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ రద్దుచేసి తిరిగి తండ్రి అయిన రాజకొమురయ్య పేరుమీద పట్టా చేసి పాస్ బుక్ అందజేశామని తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి

### అడిషినల్ కమిషనర్ జోనా

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**

గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జీడబ్ల్యుఎంసీ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యలపై వినతిపత్రాలను బల్దియా అదనపు కమిషనర్ జోనా స్వీకరించారు. అనంతరం ఇట్టి ఫిర్యాదులను పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా ఇంజనీరింగ్ 10, హెల్త్ అండ్ సానిటేషన్ 6, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 5, టౌన్‌ప్లానింగ్ 24, మంచినీటి సరఫరా 1 మొత్తం 46 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజిరెడ్డి, హెచ్‌ఓ రమేష్, బయలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, ఇన్‌చార్జి సీపీ రవీంద్ర, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బల్దియా కమిషనర్‌ను కలిసిన సెక్రటరీ

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**



బల్దియాలో ఇటీవల సెక్రటరీగా నియమితులైన లక్క అలివేలు సోమవారం కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సెక్రటరీకి శుభాకాంక్షలు తెలిపారు. సెక్రటరీగా నియామకం అయిన అలివేలు అంతకుముందు మహబూబాబాద్ ఆర్డీవోగా విధులు నిర్వహించారు.

## మహాదేవస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు



**రఘునాథపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త :**

పరమ శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాసం మొదటి సోమవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు వేదమంత్రాలతో ప్రత్యేక రుద్రాభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులు తెల్లవారుజామున నుంచే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. కార్తీక దీపాలతో ఆలయాలు నూతన శోభను సంతరించుకున్నాయి. ఈసందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కూరేళ్ల ఉపేందర్ రేణుక దంపతులు మాట్లాడుతూ కార్తీక మాసం నెలరోజులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవి గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి నేత, ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ, స్థానిక వ్యాపార వేత్తలు గందెరవి దంపతులు, బిల్దే శ్రీనివాస్ గుప్తా, సోమేశ్వర్ గుప్తా, లింగయ్య గుప్తా, బచ్చు చిరంజీవి దంపతులు, ఇమ్మడిశెట్టి హరికృష్ణ, మహిళలు భక్తులు ఆకుల జ్యోతి, కొన్నెరమ, గందె మంజుల పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియ ఈనెల 6 నుండి ప్రారంభమవుతుంది..

### ఎన్యూమరేటర్లు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా గణన చేయాలి.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియ ఈ నెల 6వ తేది నుండి ప్రారంభం అవుతుందని ఎన్యూమరేటర్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా గణన చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) బాబురావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహణకు నియమించిన భూపాలపల్లి, కాటారం డివిజన్ల ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సిపిఓ సర్వేపై పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ జిల్లాలో సర్వే ప్రారంభం అవుతుందని తెలిపారు. సర్వే విధులు కేటాయించిన ఎన్యూమరేటర్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే నిర్వహణలో ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారం సేకరణ చేయాలని పేర్కొన్నారు. సర్వేలో 10 మంది



ఎన్యూమరేటర్లకు పర్యవేక్షణకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే నిర్వహణలో మండల నోడల్ అధికారి, కోర్ టీము, జిల్లా నోడల్ అధికారిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. 150 కుటుంబాలను ఒక బ్లాకుగా కేటాయించామని, తదుపరి కుటుంబాలకు బై నంబర్‌తో గణన చేయాలని తెలిపారు. సర్వే జరిగిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## అవగాహనతోనే సర్వే వేగవంతం

### జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా



**జనగామ టౌన్, నవంబరు 3 ప్రభాతవార్త :**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే వివరాల సేకరణ పూర్తి అవగాహనతో వేగవంతంగా చేపట్టగలుగుతామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. సోమవారం జనగామ మున్సిపాలిటీ, స్టేషన్‌ఘన్‌పూర్‌లోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్‌లో సమగ్ర కుటుంబ సర్వేపై ఏర్పాటు చేసిన ఎన్యుమరేటర్స్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సర్వే తీరుపై అవగాహన పెంచారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కోడ్ 19 మున్సిపల్ కోడ్ జీరో ఒకటిగా తెలియచేశారు. ఈ బీ మ్యాపు ఆధారంగా ఇండ్లను గుర్తించాలన్నారు. మొదటి రోజు ఈబీ మ్యాపు ద్వారా ఇండ్లను సర్వే చేస్తూ డయాగ్రమ్‌గా వేసుకోవాలన్నారు. ప్రతీరోజు పది ఇండ్ల దాకా పూర్తి వివరాలు నమోదు చేసే విధంగా ప్రతీ ఇంటికి వెళ్లి వివరాలకు కావాల్సిన పత్రాలను సిద్ధం చేసి ఉంచుకోవాలని తెలియ చెప్పాలన్నారు. తద్వారా సర్వే వేగవంతంగా ఉంటుందన్నారు. సేకరించిన వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ బహిర్గతం చేయరాదని గోప్యంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ సమాచారం పూర్తి భద్రతతో కూడుకున్నదని మరొకసారి తెలియచేశారు. పూర్తి చేసిన దరఖాస్తులను సూపర్‌వైజర్ల ద్వారా అందచేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఘన్‌పూరన తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జయశ్రీ పాల్గొన్నారు.






## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ఐనవోలు, నవంబర్ 04, ప్రభాతవార్త**

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. సోమవారం మండలంలోని కొండపర్తి గ్రామ రైతు వేదిక వద్ద ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు దఫాలుగా రూ.1 లక్ష రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ రెండు లక్షల పంట రుణమాఫీ చేస్తున్నారన్నారు. సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ కాని రైతులు సంబందిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. వరి ధాన్యంలో తేమశాతం అధికంగా లేకుండా చూసుకొని మద్దతు ధరతో పాటు సన్నవడ్లకి ఐదు వందల రూపాయల బోనస్‌ను ప్రభుత్వం ఇస్తుందన్నారు. రైతులు అపోహలతో దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నాగపద్మజ, తహశీల్దార్ విక్రమ్‌కుమార్, ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు, ఏవో సునీల్‌కుమార్‌రెడ్డి, సెర్ప్ ఏపిఎం శ్రీలత, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబు, సరస్వతి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు శిరీష, సీసీ శంకరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, నాయకులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, ఏఈవో ఉన్నారు.

## అక్రమ అరెస్టులు సరైనవి కావు

### నడికూడ మండల మాజీ సర్పంచ్‌లు



**నడికూడ, ప్రభాతవార్త:**

అర్ధరాత్రి అక్రమ అరెస్టులు సరైనవి కావని నడికూడ మండల మాజీ సర్పంచ్‌లు అన్నారు. సర్పంచ్‌ల బిల్లుల కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయుటకు సెక్రెటరియేట్ వద్దకు వెళ్తుంటే ఇంటి వద్ద అర్ధరాత్రి 12 గంటలకు ఒక ఉగ్రవాదుల్లా అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తీసుకెళ్లడం జరిగిందని నడికూడ మండల గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఊర రవిందర్‌రావు, సాంబశివరెడ్డి, సదానందం, రవిందర్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలచే గెలుపొంది గ్రామాభివృద్ధి కోసం లక్షల అప్పులు చేసి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలు అయినా కూడా బిల్లులు రాలేదని బిల్లులు కోసం అధికారులకు మెమోరాండం ఇచ్చుకుంటూ నిరసన తెలియజేశామని అయినా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేసే దోరణిలో మాజీ సర్పంచ్‌లను ఇబ్బందులకు గురిచేస్తున్నందున మరోసారి ప్రభుత్వానికి నిరసన తెలియజేయడానికి వెళ్తున్న ముమ్ములను అరెస్టులు చేయడం సరైనది కాదని వారు అన్నారు.

# చౌప్పం చెరువు ఆక్రమణపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

**- లేఔట్‌ను రద్దుచేసి**

**చెరువుభూమిని రక్షించాలి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



లింగాలఘణపురం మండలం వడిచర్ల రెవెన్యూ నవాబుపేట గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 841, 842, 843, 844, 845, 847, 848లో గల చౌప్పం చెరువును పూర్తిగా కబ్జాచేసి గ్రీన్‌సిటీ పేరుతో చేసిన అక్రమ లేఔట్ ద్వారా ప్లాట్ల కొనుగోలు దారులు భవిష్యత్‌లో నష్టపోకుండా లేఔట్‌ను రద్దుచేసి చెరువుభూమిని రక్షించాలని కోరుతూ లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికి చెందిన బోయిని రాజు సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాకు గ్రీవెన్స్‌లో పిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన కలెక్టర్‌కు అందించిన వినతిపత్రం లోని వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని నవాబుపేట గ్రామ పరిధిలోగల చౌప్పం చెరువు కబ్జాకు గురవుతున్న విషయంలో గతంలో పలుమార్లు దరఖాస్తుల ద్వారా అధికారులకు తెలిసేవిధంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినా అప్పటి బీఆర్‌ఎస్‌పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి బెదిరింపులకు పాల్పడి చౌప్పం చెరువు సగానికి పైగా కబ్జాచేసి లేఔట్ చేసి చెరువులోకి యశ్వంతాపురం వాగు ద్వారా వచ్చే నాలాను కబ్జాచేసి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి చెరువు వంద ఎకరాలకు పైగా ఉన్న చెరువులో సుమారు 25ఎకరాలకు పైగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధి చెరువు భూమిని కబ్జాచేశారని తెలిపారు. అలాగే దాని చుట్టుపక్కల భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి అప్పటి బీఆర్‌ఎస్ నాయకుల అండదండలతోనే పక్కనే ఉన్న చెరువునుకూడా కబ్జా చేశారన్నారు. ఈవిషయమై గతంలో ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శితోపాటు సంబంధిత జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. గతంలో జేసీగా పనిచేసిన ఓజె మధు ప్రాథమికంగా విచారణ చేసి ఫీల్డ్ సర్వే ద్వారా సుమారు 25ఎకరాలకు పైగా కబ్జాకు గురైనట్లు పత్రికాముకంగా తెలియచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెరువుల ఆక్రమణపట్ల ఉక్కుపాదం మోపుతూ హైడ్రా పేరుతో కట్టడాలను తొలగిస్తున్న క్రమంలో హన్మకొండ కు చెందిన కంది శ్రీనివాస్‌రెడ్డి, శేషగిరిరావు, మెట్టు జయదీప్‌రెడ్డి లు గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నాయకుల అండదండలతో అడ్డగోలుగా కబ్జాలకు పాల్పడి 70ఎకరాలలో గ్రీన్‌సిటీ పేరుతో వెంచర్ చేసి అక్రమ పద్ధతిలో డీటీసీపీ లేఔట్ అనుమతి పొంది ప్లాట్లను చేసి ఎకరాకు 25వేల రూపాయలతో కొనుగోలు చేసిన భూమిలో గజానికి రూ.8వేలు చొప్పున విక్రయిస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అడ్డగోలుగా చెరువులోని మట్టిని తవ్వి లేఔట్‌లో పోసి చుట్టు ప్రహారీగోడ నిర్మించడం వల్ల చెరువులోకి వచ్చే నీరు లేఔట్ చుట్టు పెట్టిన గోడద్వారా చుట్టుపక్కల గల పంట పొలాల్లో చేరి పంటలకు, రైతులకు నష్టం వాటిల్లుతున్నదన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు చెరువులకు బఫర్‌జోన్, గ్రీన్‌జోన్ లాంటి నిబంధనలు చెరువుల విస్తీర్ణాన్ని బట్టి అనేక నిబంధనలు ఉన్నప్పటికీ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం రెవెన్యూ అధికారుల తప్పుడు నివేదికల వల్ల ప్లాట్లు కొనుగోలు దారులకు నష్టం వాటిల్లుచున్నందున వెంటనే గ్రీన్‌సిటీ పేరుతో పొందిన డీటీసీపీ లేఔట్ అప్రూవల్‌ను రద్దు చేయాలని కోరారు.

## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు భూసేకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జాఫర్‌గడ్ మండలంలో కోనాయచలం గ్రామం వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమిని సోమవారం కలెక్టర్ ఆర్డీవో డీఎస్ వెంకన్నతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనువుగా ఉన్న స్థలాన్ని పరిశీలిస్తూ ఇట్టి స్థలంపై ఎటువంటి అభ్యంతరాలు ఉండకూడదని, సర్వే నంబర్ల వారీగా నివేదిక త్వరితగతిన అందచేయాలన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రవాణా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రవాణా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి, విశ్వనాథపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ సందర్శించి కొనుగోళ్ల తీరును రిజిస్టర్‌ల ద్వారా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రవాణా చేపట్టి తరలించాలన్నారు. దొడ్డరకం, సన్నరకం ధాన్యాన్ని పరిశీలించారు. తేమశాతం వస్తేనే కొనుగోలు చేస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. సన్నరకం దొడ్డురకం విక్రయాలను వేర్వేరుగా చేపట్టాలని నిర్వాహకులకు తెలిపారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తున్నట్లు రైతులకు కలెక్టర్ తెలిపారు. ట్యాబ్ ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకుని పరిశీలించారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను కోరారు. కలెక్టర్ వెంట ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

*బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :*



సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల రాష్ట్ర కమిటీ శాంతియుత ధర్నాకు వెళ్లకుండా బచ్చన్నపేట మండల సర్పంచ్‌లు నరెట్ల బాల్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ముసిని రాజుగౌడ్, శివరాత్రి రాజనర్సు, మహ్మద్ ఆజాం, కోనేటి స్వామి, పర్వతం మధుప్రసాద్‌లను పోలీసులు అక్రమ అరెస్టు చేసినట్లు తెలిపారు.

## నియోజకవర్గాలలో ఓటరునమోదు శిబిరాల నిర్వహణ

*జనగామ, నవంబరు 3 ప్రభాతవార్త :*



జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో స్వీప్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వ్యవస్థలో ప్రజలు చురుకుగా పాల్గొనడం గురించి అవగాహన కల్పించడమే స్వీప్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. సోమవారం జనగామ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటరు నమోదు శిబిరాలను నిర్వహించినట్లు, ప్రత్యేకంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఓటరు నమోదు శిబిరంలో ఎన్నికల సిబ్బంది పాల్గొని జనవరి 1, 2025నాటికి 18సంవత్సరాలు చేరుకోనున్న విద్యార్థులకు ఫారం-6 దరఖాస్తులను పంపిణీ చేశారన్నారు. జనవరి 1, 2025 అర్హత తేదీకి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు ఫారం-6ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని విద్యార్థులకు వివరించారన్నారు. అలాగే తమ ఓటరు వివరాలలో ఏమైనా సవరణలు లేదా మార్పులు అవసరమైతే ఫారం-8దాఖలు చేయడం ద్వారా చేసుకోవచ్చని విద్యార్థులకు, పౌరులకు అవగాహన కల్పించారని కలెక్టర్ తెలియచేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరుమృతి

*రఘునాథపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. మండలంలోని బానాజీపేట-కల్వాలపల్లి గ్రామాల మధ్య బొలేరో వాహనం ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో బానాజీపేట గ్రామానికి చెందిన రచ్చ శ్రీహరి (55) మృతిచెందాడు. శ్రీహరికి ముగ్గురు పిల్లలు, భార్య ఉందని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఆస్పత్రికి తరలించారు. రచ్చ శ్రీహరి మృతితో బానాజీపేట గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. మృతుడి జనగామ ప్రభుత్వ ఆస్పత్రిని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జంగిటి విద్యానాథ్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :*



మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త గ్రామ యూత్ అధ్యక్షుడు రామగల్ల సంతోష్ అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకల బాలప్రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్ కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి వెళ్లి అతని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీబాపురెడ్డి, చిన్నరామన్‌చర్ల గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్‌రెడ్డి, మండల యూత్ నాయకుడు ఎద్దు హరీష్, బోయిని కొండస్వామి, గుర్రపు బాలరాజు, దిడిగ రమేష్, జ్యోతిభాస్కర్, ఉపాధ్యక్షులు బెజగం నరేష్, ఎస్టీసెల్ మండల ఉపాధ్యక్షులు మనుపటి నర్సింహులు, గ్రామ మహిళా అధ్యక్షురాలు గుల్లపల్లి ఊర్మిల, జనగామ జిల్లా కళాకారులు కళ్లెం శైలజ, బాపూగౌడ్, నరసింహచారి,ఎం.శ్రీనివాస్, కె.కర్ణాకర్, కె.యాదయ్య, జి.వెంకటనర్సయ్య, బాలరాజు, రామగల్ల ఎల్లయ్య, జి.లక్ష్మయ్య, మల్లేశ్, అంజననకుమార్, భాను, అనిల్, నవీన్, కర్ణాకర్ పాల్గొన్నారు.

## నర్మెట గురుకుల పాఠశాలను రఘునాథపల్లికి మార్చాలి

*జనగామ టౌన్, నవంబరు 4 ప్రభాతవార్త :*

నర్మెట మండలానికి చెందిన తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను రఘునాథపల్లి మండలకేంద్రానికి మార్చాలని కోరుతూ టీజీపీఏ అధ్యక్షుడు గట్టగళ్ల సురేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్మెటలో సరైన భవనం లేదని గురుకుల పాఠశాలను చేర్యాలకు తరలించారని, దీనివల్ల అక్కడ సరైన వసతులు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పాఠశాలను రఘునాథపల్లి మండలకేంద్రానికి తరలించాలని వారు ఈసందర్భంగా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన పత్తి తెచ్చి మద్దతు ధర పొందండి

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

పత్తి రైతులు తేమ లేకుండా నాణ్యమైన పత్తి మార్కెట్‌కు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఉమమహేశ్వరి కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోళ్ల కార్యక్రమాన్ని కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరు గాలం కష్టపడి పత్తిని పండిస్తున్నారని అకాల వర్షాలు చీడ పీడలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పండించిన పత్తిని నాణ్యమైనదిగా శుద్ధి చేసి మార్కెట్‌కు తీసుకురావాలని కోరారు. సీసీఐ నిబంధనల ప్రకారం తేమ 12 శాతం పైన ఉంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూపాయలు 7521లకు క్వింటా చొప్పున తీసుకుంటారన్నారు. మార్కెట్ అధికారులు సీసీఐ అధికారులు రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా సక్రమంగా కొనుగోళ్లను చేపట్టాలన్నారు. అదేవిధంగా డబ్బులు సకాలంలో అందించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో అనాధికార కొనుగోళ్లను నివారించి రైతులకు లాభం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు న్యాయం చేసేది అన్ని రకాల ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుం దన్నారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి, స్థానిక ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి రెడ్యానాయక్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక తహసీల్దార్ రాజేష్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ప్రజల మౌలిక సమస్యలను గాలికి వదిలేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



ప్రజల కనీస మౌలిక సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం ఆరోపించారు. ఈ మేరకు సోమవారం నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో ఈనెల 7న హైదరాబాద్‌లో జరగనున్న జాతీమ సెమినార్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాజమౌళి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మతోన్మాద, ఫాసిస్టు కార్పొరేట్ శక్తుల ప్రమాదం వామపక్ష కమ్యూనిస్టు శక్తుల తక్షణ కర్తవ్యం అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 7న జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నామని ఈ సెమినార్‌కు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భారత రాజ్యాంగ విలువలను పూర్తిగగా నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో దేశంలోని అన్ని వామపక్ష, కమ్యూనిస్టు శక్తులు ఐక్యంగా ప్రజా ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుమాల రమేష్, కర్నే సాంబయ్య, గుర్రం రవి, ఆకుల రాజేందర్, అల్లం నరసయ్య, కేశెట్టి సూరయ్య, వక్కల రాజమౌళి, కేశెట్టి శ్రీనివాస్, కందికొండ సాంబయ్య, గాదగోని బాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ వెల్ఫేర్ గురుకులంలో ఓటు హక్కుపై అవగాహన

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



నర్సంపేట ఎస్సీ, మైనార్టీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో సీట్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి ఓటర్ అవర్నెస్ మీద క్యాంపెన్సింగ్ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోనుటకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అని ఈ ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకొని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా భావించే నాయకున్ని ఎన్నుకొనుటకు ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఓటు శాతాన్ని పెంచే విధంగా చూడాలని వారే కాకుండా వాళ్ల కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వాళ్లకు తెలియజేస్తూ ఓటు నమోదు శాతాన్ని పెంచాల్సిందిగా ఈ సందర్భంగా యువతీ యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎంపిడివో, ఎంపివో, ఎస్సీ, మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు పాటుపడాలి

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త




అమరవీరుల ఆశయ సాధన కోసం పాటుపడాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ చేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం ఈ దేశ విముక్తి కోసం భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీ వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కార్మిక కర్షక రాజ్యం కోసం పోరాడి అసువులు బాసిన చంద్ర పుల్లారెడ్డి రామ నర్సయ్య దొరన్న ధర్మన్న బాటన్న ఎల్లన్న లింగన్న రాయల సుభాష్ చంద్రబోష్ డివి కృష్ణ రాయల చంద్రశేఖర్ అన్న ఎంతోమంది అమరవీరుల పేద ప్రజల రాజ్యం కోసం ప్రాణాలర్పించారన్నారు. వారి ఆశయ సాధన కోసం మనం పని చేయాలని అదేవారికి ఇచ్చేటువంటి నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ధార లింగన్న, మోతే వీరారెడ్డి, రుబాబు లచ్చులు, శేఖర్, కొమురయ్య, మహేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, నవంబర్ 4, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఈదునూరి భిక్షపతి లలిత గార్ల కూతుర్లు శారీ ఫంక్షన్‌కి హాజరై చిన్నారులు శరణ్య జస్మికలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, పట్టణ పార్టీ అద్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఎజిపి బండి శివకుమార్, మండల నాయకులు కొలొన వెంకట సుబ్బారెడ్డి, చల్ల శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను తదితరులు చిన్నారులను ఆశీర్వదించారు.



## గ్రామ గ్రామాన ఎంసిపిఐ పార్టీని భలోపేతం చేయాలి

దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త



గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం ఎంసిపిఐయు పార్టీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ సెమినార్‌కు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు బాదిస్తున్న తీరు పూర్తిగా భారత రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్, సురేందర్, బత్తిని కుమారస్వామి, మల్లికార్జున్, సతీష్, రాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన దుడ్డె సాంబలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం మృతురాలి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించి ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ రామారావు, నాయకులు సురేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల పందెం ఆటగాళ్ల అరెస్టు

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో నమ్మదగిన సమాచారం మేరకు కోడిపందాలు ఆట ఆడుతున్నారని సమాచారం రాగా అక్కడికి ఎస్ఐ రవికుమార్, పోలీస్ సిబ్బందితో తనిఖీ చేయగా ఏడుగురు వ్యక్తులు కోడింపందాలు ఆట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో జగన్నాథం రాజు, బొల్లు వెంకట్, నూనె కుమారస్వామి, ఘంటశాల నాగరాజు, తడం సమ్మయ్య, బోడ వీరన్న, భూక్య సురేష్ వీరి వద్ద నుండి 3 కోడిపుంజులు, 35 చిన్న కత్తులు, 1 కొడవలి, ఏడు సెల్‌ఫోన్లు, 14610 డబ్బులను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలి

*భూపాలపల్లి, నవంబర్04, ప్రభాతవార్త*



కామ్రేడ్ సుధమ ప్రసాద్ ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 6న నిర్వహిస్తున్నందున జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపల్లి మల్లేష్ కోరారు. భూపాలపల్లి పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీహార్ రాష్ట్ర ఆరా ఎంపి కామ్రేడ్ సుధమ ప్రసాద్ ఆత్మీయ సమ్మేళనం యాదాద్రి భువనగిరి శ్రీవిజయలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించే కార్యక్రమంకు పార్టీ కార్యకర్తలు, విద్యార్థి సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలపాక నరేష్, చంద్రగిరి శంకర్, ఉదయ్ తదితరులు పాల్గోన్నారు.

## మోరంచ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు

*భూపాలపల్లి, నవంబర్04, ప్రభాతవార్త*



భూపాల పల్లి మండలం మోరంచపల్లి ఎత్తిపోత పథకం మరమ్మత్తుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 34.20 లక్షల నిధులను మంజూరు చేయటం జరిగిందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాడ రఘునాథ్‌రెడ్డి వెల్లడించారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా మోరంచపల్లి ఎత్తిపోతల పథకం పూర్తిగా దెబ్బతినగా మరమ్మత్తుల కోసం నిధులను మంజూరు చేయాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావుకు వినతి పత్రం అందజేసి నిధులను విడుదల చేయాలని కోరటం జరిగిందన్నారు. ఎంఎల్ఎ చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరమ్మత్తు కోసం నిధులను విడుదల చేయగా త్వరలో టెండర్‌లను పిలవటం జరుగుతుందని వెల్లడించారు. నిధులను మంజూరు చేయించుటకు కృషి చేసిన ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్‌క్రాస్ సోసైటి ఆద్వర్యంలో దుప్పట్ల పంపిణీ

*భూపాలపల్లి, నవంబర్04, ప్రభాతవార్త*



రెడ్‌క్రాస్ సోసైటి ఆద్వర్యంలో మున్సిపాలిటి సిబ్బందికి శానిటేషన్ దుస్తులు, దుప్పట్లను భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్య నారాయణరావు సోమవారం పంపిణీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సోసైటి అద్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కేఎస్ కిరణ్ ఆద్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో శానిటేషన్ దుస్తులు, దుప్పట్లు అందజేశారు. రెడ్‌క్రాస్ సోసైటి సభ్యులు, కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### -లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

*రేగొండ, నవంబర్ 4, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి సాధ్యపడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 43 మంది లబ్దిదారులకు 40 లక్షల 30 వేల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ నిలుస్తుందని అన్నారు. ఎంతోమంది ఆడపిల్లలకు అండగా నిలుస్తుందని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ గ్యాస్, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు కూడా మహిళల పేరు మీదనే పంపించేస్తామని అన్నారు. ప్రజా పాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్వేతరావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా నాయకులు పున్నం రవి, మటికె సంతోష్, పట్టెం శంకర్, మైస బిక్షపతి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, పాతపెల్లి సంతోష్, సూరం వీరేందర్, మేకల బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, పొనుగంటి వీరబ్రహ్మం, వడ్డాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

*మహాదేవపూర్(కాటారం),నవంబర్ 4, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన తోడే లక్ష్మి తన ఇంట్లో నిషేదిత గుడుంబా అక్రమంగా విక్రయిస్తున్నదని మహాదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్‌కి నమ్మదగిన సమాచారం రాగా, వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో యుక్తంగా తోడే లక్ష్మి ఇంట్లో తనిఖీ చేయగా 06 లీటర్ల నిషేదిత గుడుంబా దొరికినట్లు తెలిపారు. వెంటనే మహాదేవపూర్ ఎస్ఐ అట్టి గుడుంబాను స్వాధీనపరచుకొని, పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఆర్డిఓ మంగిలాల్‌తో కలిసి స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు వసూలు చేశారనే మావోయిస్టు వార్తను ఖండిస్తున్నాం

### -మాల మహనాడు జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు

*కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త*



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పథకంలో డబ్బులు వసూలు చేశారనే మావోయిస్టు వార్తను ఖండిస్తున్నట్లు మాల మహనాడు జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం మండలంలో నిరుపేదల నుండి డబ్బులు వసూలు చేశారని, నాపై కొందరు కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దళితునినైనా నేను దళితుల వద్ద ఎలా డబ్బులు తీసుకుంటానని ప్రశ్నించారు. ప్రతిపక్షాల అగ్రవర్ణ నాయకులు కుట్రలు పన్ని మనోవేదనకు గురి చేయాలని పన్నిన పన్నాగంగా తెలుపుతున్నట్లు ప్రకటించారు. దళిత బంధు వసూళ్ళకు నాకు ఎలాంటి సంబంధం లేదని త్వరలోనే వాస్తవాలు బయటకు వస్తాయని భూపెల్లి రాజు అన్నారు. అదేవిధంగా కుట్రలు పన్నిన వారి వివరాలను కూడా బయటపెడుతామని తెలిపారు.

## జీఎంగా రాజేశ్వర్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరణ

*భూపాలపల్లి, నవంబర్04, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా ఏనుగుల రాజేశ్వర్‌రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించగా ఐఎన్‌టియుసి బ్రాంచీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేశారు. జీఎం కార్యాలయంలో జీఎంను కలసిన ఐఎన్‌టియుసి బ్రాంచీ ఉపాద్యక్షులు జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ ఉపాద్యక్షులు పసునూటి రాజేందర్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా పరిస్థితులను వివరించారు.

## రాజకీయ కక్షతోనే మంత్రి శ్రీధర్ బాబుపై పుట్ట మధు అసత్య ఆరోపణలు

### -మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే నైతిక హక్కు పుట్ట మధుకు లేదు

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

*కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త*



రాజకీయ కక్షతోనే మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేశారని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కాటారం మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ ఒక్క డెలివరీ పక్రియా సరిగా లేక భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించడం జరిగిందని, అనంతరం ప్రసవంలో శిశువు మరణించడం చాలా బాధకరం అని కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి సానుభూతి తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీచైర్మన్ పుట్ట మధు ఈ సందర్భాన్ని రాజకీయ స్వలాభం కోసం మంత్రి శ్రీధర్ బాబు మీద అసత్య, ఆరోపణలు చేస్తూ, శవ రాజకీయాలు చేస్తూ పబ్బం గడిపేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. మహిళా డాక్టర్ అయినటువంటి ఒక దళిత బిడ్డ వైద్య వృత్తిని ఎంచుకొని కష్టపడి చదివి డాక్టర్ అయ్యి మన మండలంలో వైద్య సేవలు అందిస్తూ అనునిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని హాస్పిటల్ దగ్గర్లోనే నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తుందని అన్నారు. ఇప్పటివరకు ఆ వైద్యురాలు 76 డెలివరీలు చేసి రెండు సార్లు ఉత్తమ వైద్యురాలిగా అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. అటువంటి వైద్యురాలిపై రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా శిశువు మరణానికి కారణం వైద్య రాలని ఆరోపణలు చేసి రోజు రోజుకి మీ స్థాయిని మీరే దిగజార్చు కుంటున్నారని హితవు పలికారు. ఏనాడు దళితుల పట్ల గానీ, బహుజనుల పట్లగాని ప్రేమ లేదు కేవలం నీ రాజకీయ స్వలాభం కోసం బహుజన వాదాన్ని వాడుకుంటావన్నారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు లపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల తిరుపతిరెడ్డి, కామిడీ వెంకటరెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, చీనాల బ్రహ్మారెడ్డి, చల్ల జక్కిరెడ్డి, భూపెల్లి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు చీమల సందీప్, తెప్పల నరేష్, కంకణాల రఘునందన్, సుందిళ్ల ప్రభుదాస్, మేడిపల్లి కిరణ్ లతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ**

**అధికారి మురళీధర్**



మహబూబాబాద్,నవంబర్4,(ప్రభాతవార్త): జాతీయ వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై వైద్య అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన మెటర్నల్ చైల్డ్ హెల్త్, కీటకజనిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, విస్తృత వ్యాధి నిరోధక టీకాలు, కుష్టువ్యాధి, క్షయవ్యాధి, హెచ్ఐవి ఎయిడ్స్, కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలను 12వారాల్లో నమోదు చేయాలన్నారు. మొదటి,రెండు చెకప్‌లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారితో, మూడు,నాలుగు చెకప్‌లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైతే స్కానింగ్ కూడా తీయబడునని తెలిపారు. గర్భిణీ స్త్రీలను తీసుకెళ్లడానికి 102వాహనాన్ని ఉపయోగించుకోవాలని, సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిజేరియన్ ఆపరేషన్‌లు తగ్గించి నార్మల్ ప్రసవాలపై అవగాహన కల్పించాలన్నారు. శిశువు జన్మించిన నాటి నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. అసంక్రమిత వ్యాదులు ఉండి 30 సంవత్సరాలు పైబడిన వారిని పరీక్షించి మందులు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరు అభా కార్డు ఆన్‌లైన్‌లో క్రియేట్ చేసుకోవాలని తెలిపారు. రెండు వారాల మించి దగ్గు ఉన్నట్లైతే వెంటనే తెమడ పరీక్ష చేయించుకోవాలని వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులు వాడాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ సుధీర్‌రెడ్డి, సారంగం, నాగేశ్వర్‌రావు, లక్ష్మీనారాయణ, శ్రావణ్‌కుమార్, డిప్యూటి డెమో ప్రసాద్, డిపిహెచ్ఎన్‌వో మంగమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు, పురుషోత్తం, సబ్ యూనిట్ ఆఫీసర్‌లు శ్రీనివాస్, రామకృష్ణ, డిపిఓ రుక్ముద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

# యువత బిజెపి వైపు మొగ్గుచూపుతుంది

కురవి,నవంబర్4,(ప్రభాతవార్త):



దేశంలో యువత భారతీయ జనతాపార్టీ వైపు మొగ్గుచూపుతుందని మానుకోట బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ ప్యానెల్ బోర్డు సభ్యుడు చీకటి మహేష్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలు, రైతులు బిజెపి పార్టీ మోడీ నాయకత్వంలో పనిచేయడానికి ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఒక్కో కార్యకర్త 100మందిని బిజెపిలో చేర్పించి క్రియాశీలకంగా మారాలని సూచించారు. బిజెపిలో చేరాలనుకునే వారు 8800002024 నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి బిజెపిలో చేరాలన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొంతం పెంటయ్య, డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ పూర్ణచందర్‌రెడ్డి, కురవి మండల అధ్యక్షుడు రామోజు నాగరాజు, ప్రధాన కార్యదర్శి వీరన్ననాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**-సిఎంఆర్ చెక్కుల పంపిణీ**

**-పెద్దచెరువులో చేపపిల్లలను వదిలిన**

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,నవంబర్4,(ప్రభాతవార్త):



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం బయ్యారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొదటగా పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధితులకు సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బయ్యారం పెద్దచెరువులో చేపపిల్లలను వదిలారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో పూనెం బిక్షం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ మేరకు బయ్యారం మండల గీత కార్మికులు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేస్తూ మండలంలో గీతకార్మిక సంఘంలో 200మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఏజెన్సీ ప్రాంతంలో ప్రమాదాలు జరిగినప్పుడు నష్టపరిహారం అందడంలేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. అదేవిధంగా గీత కార్మికులకు సెఫ్టీ పరికరాలు ఇప్పించాలని కోరారు. కొత్తపేట ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో బయ్యారంలో ఇటీవల ప్రజల నుండి పెద్దమొత్తంలో నగదు తీసుకొని ఉడాయించిన కైరంకొండ గణేష్, రామసహాయం జానకిల వద్ద నుండి తమ డబ్బులను తమకు ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా బాధితులందరికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, తహశీల్దారు విజయ, ఎంపిడిఓ విజయలక్ష్మీ, ఎపిఓ నర్సింహరావు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్, వెంకటపతి, శ్రీను, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీను, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ

కురవి,నవంబర్4,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సర్వేపై మండలంలోని గుండ్రాతిమడుగు రైతువేదికలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో కోట వీరబాబు మాట్లాడుతూ ఈ నెల 6నుండి 30వరకు జరిగే సమగ్ర కుటుంబ సర్వేలో ఉపాధ్యాయులు విధిగా పాల్గొని వివరాలు సేకరించాలన్నారు. ఉపాధ్యాయులు సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించి ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, విద్య కుల గణనతో పాటు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పొందుపర్చాలన్నారు. కులగణనలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తమను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కులగణనపై అవగాహన కల్పించారు. తహశీల్దార్లు సునిల్‌రెడ్డి, శారధ, అధికారులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే రాజ్యాధికారం సాధ్యం

మరిపెడ,నవంబర్4,(ప్రభాతవార్త):



అందరి సహకారంతోనే రాజ్యాధికారం సాధ్యమని బిఎస్పి జిల్లా కన్వీనర్ గుగులోతు పార్వతినాయక్ అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో బాషిపంగు మహేందర్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలు, తండాల్లో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అందుకోసం ప్రతి ఒక్క లీడర్ నిబద్ధతతో పనిచేయాలన్నారు. బహుజనులకు రాజ్యాధికారం బిఎస్పితోనే సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో బిఎస్పి గెలుపు కోసం పార్టీ నాయకులు కృషిచేయాలని కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో తగరం నాగన్న, ఐతం ఉపేందర్, కిరణ్‌కుమార్, కమలాకర్, బాను, ప్రవీణ్, మనోజ్, నితిన్, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు బంగారు బాటలు వేద్దాం

**-హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,నవంబర్4,(ప్రభాతవార్త):

ప్రతి ఒక్కరు విధిగా మొక్కలునాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారించి భావితరాలకు బంగారు బాటలు వేద్దామని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న పిలుపునిచ్చారు. బయ్యారం జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ ఏర్పుల వీరస్వామి పదవీవిరమణ సందర్భంగా సోమవారం వారికి శుభాకాంక్షలు తెలిపి బయ్యారం కళాశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ జీవకోటి మనుగడకు చెట్లే ఆధారమని చెట్లు లేకుంటే జీవజాతులు మనుగడ సాగించలేవన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, పెళ్లిరోజు, పదవీవిరమణ, చనిపోయిన రోజు తదితర కార్యక్రమాలకు గుర్తుగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఇప్పటి వరకు 16లక్షల మొక్కలు నాటి అనేక అవార్డులు సొంతం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్‌వో అంబరీష, సంఘమిత్ర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక సోమవారం భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కురవి,నవంబర్4,(ప్రభాతవార్త):

కార్తీక సోమవారం సందర్భంగా మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంతో పాటు శివాలయం భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారికి అభిషేకం, పంచామృతాలతో అభిషేకించి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో సత్యనారాయణ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అనిల్, రమేష్, విజయ్, శ్రీనివాస్, అభిలాష్, విజయ్, బాలకృష్ణ, శ్రీకాంత్, రవితేజ, ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్, మహేష్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ఆర్డీవోగా కృష్ణవేణి

మహబూబాబాద్,నవంబర్4,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిణిగా కృష్ణవేణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# పంటనష్ట పరిహారాన్ని తక్షణమే చెల్లించాలి

బయ్యారం,నవంబర్4,(ప్రభాతవార్త):

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రప్రభుత్వం అందించే పంటనష్ట పరిహారాన్ని తక్షణమే చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్ నెలలోనే బాధిత రైతుల ఖాతాల్లో పరిహారం జమచేశామని ప్రకటించినా నేటి వరకు రైతులకు అందలేదన్నారు. ఇప్పటికైనా మండలంలో పంటనష్టపోయిన రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేవిధంగా సంబందిత వ్యవసాయశాఖ అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## పాఠశాలల మనుగడకు ప్రశ్నార్ధకం : డిటిఎఫ్,టిపిటిఎఫ్

*నెల్లికుదురు, నవంబర్ 4, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్రసర్వే ఎన్యుమరేటర్లగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎచ్ఎంలకు మాత్రమే తీసుకోవడంతో పాఠశాలలకు ఒకపూట సెలవు ప్రకటించాల్సిన అవసరం ఏర్పడిందని దీనితో పాఠశాలల మనుగడకు ప్రశ్నార్ధకంగా మారే ప్రమాధం ఉందని డిటిఎఫ్,టిపిటిఎఫ్ నెల్లికుదురు మండల శాఖలు సంయుక్తంగా ఆరోపిస్తూ,సోమవారం స్ధానిక ఎంపిడిఓ బాలరాజుకు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా అయా శాఖల బాద్యులు మాట్లాడుతూ...ఒక్కపూట సెలవు ప్రకటించడంతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్ధుల తల్లితండ్రులు వారివారి పనుల నిమిత్తం ఉదయమే పనుల నిమిత్తం వెళ్ళడంతో విద్యార్ది ఇంటివద్దకు పోయినప్పుడు తల్లితండ్రులు ఇంటివద్ద ఉండకుంటే ఆటంకం కలిగే అవకాశం ఉందని,పాఠశాలల పనివేళలలకు ఆటంకం కలుగుకుండా రెండు పూటల బడులు నడిచేలా ప్రత్యామ్నాయం అన్వేషించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాద్యక్షులు సైదులు పాష.డిటిఎఫ్.టిపిటిఎఫ్ మండల అద్యక్ష,ప్రధాన కార్యదర్శులు మండల రాజు,శ్రీనివాస్,ఎం సుధాకర్, రాజశేఖర్, ప్రభాకర్, మధుసూదన్, దేవేందర్, రమేష్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్ధాయి ఆర్చరీ,పెన్సింగ్ పోటీలు

*నెల్లికుదురు, నవంబర్ 4, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్ధాయి ఆర్చరీ,పెన్సింగ్ పోటీలు మూడు రోజులపాటు నిర్వహించబడుతుండగా,సోమవారం క్రీడలు ప్రారంభమైనట్లు జిల్లా ఎస్‌జిఎఫ్ క్రీడల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,పిజికల్ డైరెక్టర్ ఐలయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలోని 10ఉమ్మడి జిల్లాలకు చెందిన 14,17,19 సంవత్సరాలలోపు క్రీడాకారులు 6వందల మందితోపాటు అధికారులు 1వంది క్రీడల నిర్వాహణలో పాల్గొంటున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ నైపుణ్యాలు ప్రదర్శించి ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 20న గుజరాత్ రాష్ట్రంలోని నడియాడ్‌లో పాల్గొంటారని తెలిపారు.క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రశంశా పత్రాలను అందచేయనున్నట్లు తెలిపారు.

## గృహాజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ప్రభుత్వ విఫ్,స్ధానిక ఎమ్మెల్యే

*దంతాలపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త*

విద్యుత్ వినియోగదారులు గృహాజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ విఫ్,స్ధానిక ఎమ్మెల్యే డా.రామచంద్రునాయక్ ప్రజలకు సూచించారు. సోమవారం విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారులతో మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హాల్‌లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయగా,కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ...విద్యుత్ అధికారులు విద్యుత్ గృహా,వ్యవసాయ వినియోగదారులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని,రైతులకు పొలం బాట కార్యక్రమంలో రైతులకు విద్యుత్ ప్రమాధాల గురించి వివరించాలని దిశా నిర్దేశ్యం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ డిఈలు,ఏఈలు,కాంగ్రేస్ పార్టీ జిల్లా అద్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్,మండల పార్టీ అద్యక్షులు బట్టునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వరకట్నం వేధింపు

### ఒకరిపై కేసు నమోదు

*నర్సింంహులపేట, నవంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని దాసుతండాలో వరకట్నం వేదింపు కేసులో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు స్ధానిక ఎస్సై సురేష్ తెలిపారు.సోమవారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...గత నెల రోజుల కిందట దసర పండుగ రోజున వరకట్నం పేరుతో వేధించిన విషయంలో దాసు తండాకు చెందిన వివాహిత మహిళ ఈ నెల 1న పురుగుమందు తాగగా,చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## రహాదారితో పొంచిఉన్న ప్రమాధం

*ఇనుగుర్తి,నవంబర్ 4, ప్రభాతవార్త*



గత నెలలో కురిసిన బారీ వర్షాలకు మండల కేంద్రంలో ఉధృతంగా వరుధనీరు ప్రవహించడంతో ఇనుగుర్తి..చిన్నముప్పారం మద్యలో బంధం సమీపాన రోడ్డు అటుఇటువైపు మట్టి కొట్టుకపోవడంతో రొడ్డు ప్రమాధంగా మారింది,రెండు వాహానాలు ఒకేసారి వస్తే రొడ్డు పక్కన ఎర్పడిన వరుదతో గుంతలో పడే అవకాశం ఉందని ఐకేపి సెంటర్‌కు లారీలు రావలంటే ఇబ్బందులు పడ్తున్నారని పలువురు వాపోతున్నారు.ఈ రోడ్డుగుండా మండలంలోని వివిద తండాలను,గ్రామాలను కలుపుతున్న ఈరోడ్డు గుండా నిత్యం ప్రజలు వివిద పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుండగా,ఇదే రహాదారి గుండా స్ధానిక ఎమ్మెల్యే మురళినాయక్ ముప్పారంనకు వెళ్ళినా రోడ్డు పరిస్ధితి మారకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ఎమ్మెల్యే స్పందించి రోడ్డుమరమత్తు చేపట్టే విదంగా చొరువ చూపాలని కోరుతున్నారు.

## వయోజనులందరు ఓటు నుమోదు చేసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్,నవంబర్4,ప్రభాతవార్త:*




మున్సిపాలిటికేంద్రంలోని స్ధానిక నలంద డిగ్రీ కళాశాలలో ఓటహక్కు నమోదుపై డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో డిఆర్‌డిఏ అశోక్, బిపియం శ్యాంప్రసాద్‌లు పాల్గొని ప్రిన్సిపల్ వై.కృష్ణప్రసాద్‌తో కలసి మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన వయోజనులందరు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని దానిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ప్రజల భవిష్యత్తును మార్చడంలో ఓటుహక్కు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సదస్సులో అద్యాపకబృందం సి.హెచ్ ప్రసాద్, కృష్ణారావు, ఎస్.ప్రసాద్, నరేష్, రమేష్, గౌస్‌పాషా, ఉప్పలయ్య, శేఖర్, రేణుక, రవిశంకర్, రవి, రమేష్, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై తహాశీల్దారు దిశానిర్దేశం

*బయ్యారం,నవంబర్4,ప్రభాతవార్త:*



రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేపై సోమవారం మండల తహాశీల్దారు బి.విజయ్ ప్రభుత్వ ఉపాద్యాయులకు, పంచాయతీ, వెలుగు, అంగన్వాడి సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబాల సాంఘిక, ఆర్ధిక, కుల వివరాలను జాగ్రత్తగా సేకరించాలన్నారు. ఈ నెల 24వరకు ఒక్కో ఎన్యుమనేటర్ 150కుటుంబాలకు సర్వే నిర్వహించాలన్నారు. విదుల్లో అలసత్వం వహించకుండా ప్రశాంతమైన వాతావరణంలో సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, ఎంఈవో దేవెంద్రచారి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

*నెల్లికుదురు,నవంబర్ 4, ప్రభాతవార్త*



కాంగ్రేస్ పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో పార్టీ అండగా ఉంటుందని,పార్టీ కార్యకర్తలను ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి నాయకులుగా మీముందుంటామని జిల్లా పార్టీ సీనియర్ నాయకులు,మాజీ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు సత్యపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని శ్రీరామగిరి శివారు వెంకటాపురం గ్రామానికి చెందిన పొలం రాఘవరెడ్డి దశధిన కర్మలో కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్ని రాఘవరెడ్డి కుమారుడు వెంకట్‌రెడ్డికి,పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,మాజీ వైస్ ఎంపిపి జెల్లా వెంకటేష్,శ్రీరామగిరి సీనియర్ నాయకులు డొనికెన శ్రీనివాస్,గంజి గోవర్దన్.మండల నాయకులు గంగిడి ఎల్లారెడ్డి,తొర్రూరూరు మార్కేట్ డైరెక్టర్ బాలాజీ నాయక్,ఆరెపల్లి రామచంద్రు,దాసరి ప్రకాష్,మాదిరి ప్రశాంత్,ఆరెపల్లి వెంకన్న,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలకు వేతనం చెల్లించాలి

*నెల్లికుదురు,నవంబర్ 4, ప్రభాతవార్త*



విఓఏలకు ప్రభుత్వ హామీ ఇచ్చిన మేరకు రూ.20వేలతో కూడిన నెలసరి వేతనం చెల్లించాలని విఓఏల మండల సంఘం నాయకులు హన్మంతు, రాధిక,కవిత,ఉపేందర్,అశోక్,నసియత్ బేగం, సుజాత, రేణుక, రాము డిమాండ్ చేశారు.విఓఏల రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా ఒక్కరోజు మెరుపు సమ్మెకు అవకాశం కల్పించాలనీ కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని మయూరి సమాఖ్య ఏపిఎంకు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గ్రామ సంఘానికి గ్రేడింగ్ విధానం తొలగించాలని,మూడు నెలలకోసారి రెగ్యులర్ పద్దతిని తొలగించాలని,బకాయి ఉన్న శ్రీనిధి ఇన్‌సెంటివ్ వెంటనే గ్రామ సంఘాలకు చెల్లించాలని,గ్రామ సంఘానికి ట్యాబ్ సైకర్యం కల్పించాలని,సెర్ఫ్ ద్వార నేరుగా విఓఏలకు వేతనాలు జమచేయాలని,విఓలకు రూ.20లక్షల ప్రమాధబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## బయ్యారం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా నరేంద్రరాజు

*బయ్యారం,నవంబర్4,ప్రభాతవార్త:*



బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఎ.వి నరేంద్రరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించిన వీరస్వామి పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరేంద్రరాజు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధితో పాటు విద్యార్ధిని విద్యార్థుల్లో ఉత్తీర్ణతశాతం పెరిగేలా తనవంతు కృషిచేస్తానన్నారు. అనంతరం కళాశాల అద్యాపక బృందం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సర్వే సమయంలో పాఠశాలలు పూర్తిగా నడపాలి

**కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపడుతున్న కుల గణన సర్వే సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు రెండు పూటలా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ మండల అద్యక్షుడు గుండు సురేందర్ డిమాండ్ చేసారు. మండలంలోని పలు పాఠశాలల్లో టిపిటిఎఫ్ మండలశాఖ ప్రతినిధులు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ కుల గణన ప్రక్రియ ప్రాథమిక పాఠశాలలకు శాపంగా పరిణమించిందని ఆరోపించారు. పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సర్వే పేరిట మధ్యాహ్నం వరకు నిర్వహించి ఆ తర్వాత మూసివేయడం తగదన్నారు. దీనిపై ప్రభుత్వ పునరాలోచించాల్సి న అవసరం ఉందన్నారు. ఒంటిపూట బడుల నిర్వహణ వల్ల విద్యార్థులు నష్టపోతారన్నారు. గ్రామాలలో, తండాల్లో వ్యవసాయంతో పాటు కూలీనాలి చేసుకునే కుటుంబాలే ఉంటాయని, వారు ఉదయం పూట పనులకు వెళితే తిరిగి రాత్రికే ఇళ్లకు చేరుకుంటారని, ఒంటి పూట బడులు నడపడం వల్ల విద్యార్థులు పగటి పూటనే ఇళ్లకు వెళితే వారి మంచిచెడ్డలు ఎవరు చేస్తారని ఆయన ప్రశ్నించారు. క్రమంతప్పకుండా పాఠశాలలకు వెళితేనే విద్యార్థులకు ఆశించిన విద్యా ప్రమాణాలు రావడం లేదని, ఒక పూట బడి వల్ల



విద్యార్థులకు విద్యా ప్రమాణాలు ఏ విధంగా పెరుగుతాయన్నారు. ప్రభుత్వ తీసుకునే ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉందన్నారు. ఉన్నత పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులను కూడా సర్వేలో భాగస్వాములను చేసి ఉంటే ప్రాథమిక పాఠశాలలపై భారం తగ్గేదన్నారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలని, బకాయి చెల్లింపులను క్లియర్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నరసింహరాజు, వీసం నరసయ్య, ప్రణయ్, మోహన్‌కృష్ణ, రఘుప్రసాద్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం నుంచి పరిపాలన దాకా..!

### - హోదాలు తప్ప.. విధులు దిబ్బ..

### - పరకాలలో ప్రభుత్వం తీరు

**పరకాల, ప్రభాతవార్త, నవంబరు 04:**




పరకాల.. అది ప్రస్తుతం పురపాలక సంఘం. అంతకుమించి నియోజకవర్గ కేంద్రం. ఇక్కడ పరిపాలనా దక్షత కోసం ప్రభుత్వం తరపున అన్ని శాఖలకు సంబంధించిన కార్యాలయాలను కేటాయించింది. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో పాటు సిబ్బందిని సమకూర్చింది. అయితే వాళ్లు మన హోదాలు తప్ప విధులను విస్మరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఎంతంటే పారిశుద్ధ్యం నుంచి మొదలుకుంటే పరిపాలన వ్యవస్థ దాకా ఏ ఒక్కరు విధులు నిర్వహించిన దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పురపాలక సంఘంలో కమిషనర్ లాంటి అధికారులతో పాటు సిబ్బంది ఉన్నారు. పాలకవర్గంగా ఛైర్మన్, కౌన్సిలర్‌లు ఉన్నారు. వీళ్లంతా పేరుకే. ఎక్కడా వీరి ఉనికి కనిపించదు. అలాగే ఎక్సైజ్ శాఖ ఉంది. అక్రమ మద్యం విక్రయాలను, గుడుంబా లాంటి మత్తు పదార్థాలను అరికట్టాల్సి వుంది. ఆ శాఖకు పరకాలలో సర్కిల్ కార్యాలయం కూడా అద్దె భవనంలో కొనసాగుతోంది. వాళ్ల పరిధిలో ఎన్ని బెల్ట్ షాపులు నడుస్తున్నా ఆదాయమే మిన్న తరహాలో మిన్నకుండిపోతున్నారు. దినదినం పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీతో రహదారిలో సామాన్య జనం నడువలేని దుస్థితి. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఇక్కడ పోలీసులు తీసుకున్న చర్యలు శూన్యం. ఆ శాఖకు ఇక్కడ ఒక ఏసీపీ కార్యాలయం, సర్కిల్ పరిధి కూడా ఉంది. ఏదైనా గొడవ జరిగే పోలీస్‌స్టేషన్‌కు పోతే అక్కడ సిబ్బంది 100కు ఫోన్ చేయకపోయినవ్ అంటూ పట్టించుకోకపోవడం విడ్డూరం. 100కు ఫోన్ చేస్తే అది ఉలకదు పలకదు. రెవెన్యూ శాఖ అసలు ఇక్కడ పని చేస్తోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఐబీ శాఖ, ఆర్‌అండ్‌బి శాఖలు అసలు ఇక్కడ ఉన్నాయా..? దాంతో పాటు మైనింగ్ శాఖ అనేది ఇకటి ఉందా అని సందేహాలు ఇక్కడ వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ అక్రమంగా ఇసుకను తోడేస్తున్నారు. చెరువుల శిఖాలు కబ్జాకు గురవుతున్నాయి. రోడ్లు కొట్టుకపోయి సంవత్సరాలు గడిచినా పట్టించుకోరు. అలాగే పశుసంవర్ధక శాఖ ఇక్కడ ప్రధానంగా చెప్పుకోవాలి. ఎందుకంటే గొర్రెలు, మేకలు, గోవులను ప్రతిరోజు యధేచ్ఛగా వధించి మాంస విక్రయాలు కొనసాగిస్తున్నారు. పశువైద్యాధికారి ఆ జీవాలు ఆరోగ్యకరమైనవని ధ్రువీకరించాలి. దానికి పురపాలక సంఘం ముద్ర వేసి ఇవ్వాలి. అప్పుడే జీవాలు వధించడానికి అవకాశం ఉంటుంది. అలాంటి నియమాలు, నిబంధనలు అస్సలు కానరావు. అంతేకాకుండా ప్రభుత్వం ఆదీనంలో పలు శాఖల తీరు కూడా అధ్వాన్నం. వారంతా కేవలం హోదాలు, జీతాలకే పరిమితమనే ఆరోపణలు కోకొల్లలు. పరకాలలో ఏ ఒక్క శాఖ కూడా తమ పరిధిలో తీసుకునే చర్య గురించి చేపట్టిన పనులు శూన్యమని పలువురు ఆరోపిస్తున్నారు. దరిమిలా పారిశుద్ధ్యం నుంచి పరిపాలన వరకు పరకాలలో ప్రభుత్వ శాఖల తీరు ఇదని జనం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జవాబుదారీతనం లేని దానికి ఇంతకంటే ఇంకా ఏమికావాలని ప్రశ్నిస్తున్నారు. అలాగే ఇక్కడ లేబర్ ఆఫీస్ కార్యాలయం కూడా కొనసాగుతోంది. కార్మిక సెలవు దినాలు, వారంలో ఒక రోజు తనిఖీ చేసిన దాఖలాలు లేవని దినసరి కూలీలు ఆరోపిస్తున్నారు. కొలతలు, తూనికల శాఖ అనేది ఒకటి ఉందన్న విషయం కూడా జనాలకు తెలియకుండా పోయేలా చేశారు. కూరగాయలు, చేపలు, చికెన్, మటన్ విక్రయ కేంద్రాలలో కిలోకు 200 గ్రాముల వ్యత్యాసం వస్తున్నా కిమ్మనకుండా ఖరీదు చేసి మోసానికి గురవుతున్నారు. అలాగే ప్రజాపాలన నేపథ్యంలో అర్హులను ఎంపిక చేసే ప్రక్రియలోనూ సర్వేలు చేస్తూ అర్హులకు ఆసరా లేకుండా చేసే యోచన చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి అర్హుడికి గ్యారంటీలతో పాటు సంక్షేమ పథకాలు అందించే దిశగా కాంగ్రెస్ పాలకులు పాటుపడాలని కోరుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ వర్గీయులకే సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని ఆరోపణలు పరకాల ప్రాంతంలో కోకొల్లలు. కాగా కాంగ్రెస్ ప్రజాపాలనా ఎలా ఉంటుందో అనేది ప్రజల సందేహం కొసమెరుపు.

## రేషన్ కార్డులు అందిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు చెయ్యాలి

### -సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**



ఎల్కతుర్తి మండలంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు మాట్లాడుతూ.. సూరారం, దండేపల్లి, భావుపేట గ్రామాలతో పాటు గోపాలపూర్ తదితర గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ దళారులు తక్కువ ధరకు రైతుల కల్లాలలో కొనుగోలు చేస్తున్నారని, వెంటనే రైస్ మిల్లర్లకు ఈ ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రేషన్ కార్డులు అందించిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియ చేపట్టాలని ఊట్కూరి రాములు అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు లేదా డిజిటలన కార్డులు అందించాలని, ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక చేస్తే నిరుపే దలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. సిసిఐ నాయకులుపాల్గొన్నారు.

## కన్నుల పండువగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 4 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ మహిళా కళాశాలలో సోమవారం నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.మధుశ్రీ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యావ్యవస్థ కీలకం అని, మీరందరు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. లీడరుషిప్ క్వాలిటీస్ అందరిలో ఉండాలని తెలిపారు. మహిల కళాశాలలోని స్పెషల్స్ కాలేజీ విద్యావ్యవస్థ గురించి వివరంగా చెప్పి కొత్తగా చేరిన పిల్లలందరికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మహిళా కళాశాల అధ్యాపకులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొని హర్షం వ్యక్తంచేశారు.






## శివాలయంలో కార్తీక సోమవారం సందడి

**గూడూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



పవిత్ర కార్తీక మాస ప్రారంభం తర్వాత వచ్చిన తొలి సోమవారంనాడు గూడూరులోని సనాతన శివాలయంలో భక్తుల సందడి నెలకొంది. వేకువజామునే గుడికి చేరుకున్న భక్తులు విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకొని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కనిపించిన పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంతో పులకించి పోయారు. ఆలయ పూజారి ఆధ్వర్యంలో శివలింగం వద్ద భక్తుల చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పంచనాద హారతిని స్వామివారికి సమర్పించారు. ఇక రాత్రి సమయంలో యదావిధిగా భక్తుల శివనామస్మరణ మధ్య ఆకాశదీపానికి ఆరాధన చేసి ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు.

## టిపిఎస్‌సిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా రంజిత్‌కుమార్

**కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త**



తెలంగాణ పంచాయతి కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ (టిపిఎస్‌సిఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నాగవెల్లి రంజిత్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ హైదంరాబాద్‌లోని నాంపల్లిలో గల టిఎన్‌జిఓ భవన్‌లో జరిగిన ఎన్నికల్లో తాను అసోసియేట్ అధ్యక్షుడిగా గెలుపొందినట్లు తెలిపారు. గత పద్దెనిమిదేళ్లుగా జిల్లా, రాష్ట్రస్థాయిల్లో సంఘ నాయకుడిగా పంచాయతి కార్యదర్శుల సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. తన ఎన్నికను తెలంగాణ ఉద్యోగుల జాక్ ఛైర్మన్ మారం జగదీశ్వర్ ప్రకటించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా రంజిత్‌కుమార్ ఎన్నిక పట్ల జిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, టిజిఓ అధ్యక్షుడు రఫీలు హర్షం వ్యక్తం చేసారు.

## హైస్కూల్‌లో సఖి అవగాహన సదస్సు

**కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త**

విలేజి కేసముద్రం ఉన్నత పాఠశాలలో సోమవారం సఖి అవగాహన సదస్సు నిర్వహించారు. మహబూబాబాద్ సఖి కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో హెచ్‌ఎం చీకటి వెంకట్రాంనర్సయ్య మాట్లాడుతూ న్యాయ సహాయం, వైద్య సేవలు, కౌన్సిలింగ్ సేవలు, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి గృహం అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు, స్త్రీలపై పజరిగే హింసను ఆపుదాం-వారికి అండగా ఉందాం అనే నినాదంతో సఖి కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా మహిళ హెల్ప్ లైన్ నంబర్ 181ని ఉపయోగంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సఖీ టీం సభ్యులు స్వరూప, షాజహాన్‌బీ, ఉపాధ్యాయులు లింగమూర్తి, నాగమణి, శ్రీనివాస్, రోజారాణి, రమేష్, సుధాకర్, శిరీష, సుజాత, సిఆర్‌పిలు సరిత, నాగరాణి పాల్గొన్నారు.



## జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**ప్రభాతవార్త– సుబేదారి:**

జిల్లాలో ఖరీఫ్ కాలానికి సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ డీఆర్డీఏ ఐకేపీ, పౌర సరఫరాలు, సహకార, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ పనిచేస్తుందా, గన్నీ సంచులు అందినాయా, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయా, ఇంకా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు అయిన రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితులను కూడా రైతులకు ప్రతి రోజు అధికారులు తెలియజేయాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని 11 రైస్ మిల్లుల యజమాన్యంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి సంబంధించిన బ్యాంక్ గ్యారంటీ అండర్ టేకింగ్ జరిగిందన్నారు. జిల్లాలో 101 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 156.320 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఏఈవోలు టోకెన్లు అందజేయాలన్నారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. మిల్లుల నుండి ఏమైనా ఇబ్బందులు ఏర్పడినట్లయితే గోదాంలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో నాగపద్మజ, డీసీఎస్వో దేవరాయి కొమురయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్‌సింగ్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఉప్పునూతుల మహేందర్, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యలు పరిష్కారం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ సత్యశారద పాల్గొని ప్రజల సమస్యలను ఓపికగా వింటూ వారి నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక గొప్ప వేదిక అని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా గత వారం సమర్పించిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, పరిష్కరించుటకు వీలుకాని దరఖాస్తులను గురించి దరఖాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. మొన్న నిర్వహించిన ప్రజావాణికి మొత్తం దరఖాస్తులు 87 రాగా అందులో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు 34, కలెక్టరేట్ సంబంధించిన సమస్యలపై 10, డీఆర్‌డీవో 8, జీడబ్ల్యుఎంసీ 9 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వాటిని వారం వ్యవధిలో పూర్తి చేయాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ (ఇన్‌చార్జ అడిషనల్ కలెక్టర్) వరంగల్ విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్‌డీఓ కౌసల్యదేవి, జెడ్పీసీఈఓ రాంరెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని, ఇదే రకంగా గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతులను సమర్పించారు. ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి ప్రజాసమస్యలను పరిష్కరించాలన్నారు. ఈసందర్భంగా ప్రజలు తమ సమస్యలపై ఎవరిని సంప్రదించాలి, ఏ చట్టం ప్రకారం తమకు న్యాయం జరుగుతుందో తెలియని ప్రజలకు ప్రతీనెలా చివరి వారం జరిగే సివిల్‌రైట్స్ డే కార్యక్రమంలో వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 88దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

**ఎలాంటి ఆటంకం లేకుండా సర్వే పూర్తిచేయాలి..:**

సమగ్ర సర్వే గురించి కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర సర్వే సమర్థవంతంగా జరగాలని, స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. ఎన్యూమరేటర్‌లు తప్పకుండా ఎన్యూమరేషన్ బ్లాక్ మ్యాప్‌లను కలిగి ఉండాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి తప్పకుండా స్టిక్కర్ అతికించాలన్నారు. ఇండ్ల జాబితా ప్రకారం సర్వే జరాలని, ఎలాంటి ఆటంకం కలగకుండా జిల్లాలో సర్వే పూర్తి



కావాలన్నారు.

**తహసీల్దార్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి..:**

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని మండలాల తహసీల్దార్‌లు వెంటనే ఆయా మండలాల పరిధిలోగల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రిపోర్టును అందించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ఆదేశించారు. దాదాపుగా అన్ని కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, ఇంకా ఎక్కడైనా ప్రారంభం కాకపోతే వెంటనే ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. ప్రతీసెంటర్‌లో ఎంత ధాన్యం వచ్చింది ఎంత కొనుగోలు అయ్యింది ఆన్‌లైన్‌లో నమోదు చేశారా లేదా అనే వివరాలను రిజిష్టర్‌లను కొనుగోలు కేంద్రాలలో ఉండాల్సిన యంత్రాలను, మౌలిక వసతులను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## కేయూ ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 4 ప్రభాతవార్త :**

కేయూ ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షలను రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.బీఎస్ ఎల్ సౌజన్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు జిల్లా ప్రభాతవార్త :**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ సంపత్‌రావు, ఆర్డీవో ఎన్. వెంకటేష్‌లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన ధరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ 17, పెన్షన్లు 20, ఇందిరమ్మ ఇండ్లు 3, ఉద్యోగ,ఉపాధి కొరకు 7, ఇతర శాఖలకు సంబంధించినవి 15 మొత్తం 62 దరఖాస్తులను జిల్లా కలెక్టరన స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్లఓ ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిస్కారం అంశంపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి శాఖలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేస్తున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారుకలు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎన్.గోపాలరావు, డిసిఓ సర్దార్‌సింగ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈ విద్యుత్‌శాఖ నాగేశ్వరరావు, డిఏఓ తేజోవతి, డిడబ్లుఓ ఇంచార్జ శిరీష, డిఎండిసిఎస్ఓ రాంపతి, ఇతర అధికారులకు పాల్గొన్నారు.

## ఇద్దరు హెడ్ కానిస్టేబుల్‌పై బదిలీల వేటు

**వార్త కథనానికి స్పందన**


కాసుల కోసం కానిస్టేబుళ్ల కయ్యం ?
-లంచం సొమ్ము కోసం రాణాలోనే బాహాబహి
-వాటాలు కుదరక డిష్యుం డిష్యుం
-ఖాకీల నడుమ చిచ్చు పెట్టిన వెయ్యి రూపాయలు

**నిఘాటీమ్, నవంబర్ 4, ప్రభాతవార్త**

నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు కానిస్టేబుల్‌పై బదిలీ వేటు పడింది. కాసుల కోసం కానిస్టేబుల్‌ల కయ్యం అంటూ వార్త దినపత్రికలో సోమవారం ప్రత్యేక కథనం వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై వరంగల్ పోలీస్ కమీషనర్ ఘాటుగా స్పందించినట్లు తెలుస్తుంది. వెంటనే సంబంధిత అధికారులతో జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులను సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సోమ్లానాయక్‌ను ఎలుకతుర్తికి మరో కానిస్టేబుల్ మోహన్‌ను ధర్మసాగర్‌కు బదిలీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ వ్యవహారం సిబ్బంది తీరు వంటి అనేక విషయాల పైన సీపీ ఆరా తీసినట్లు తెలిసింది.

## ఇంటర్ యూనివర్శిటీ తైకాండో జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 4 ప్రభాతవార్త :**



కేయూ తైకాండో పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని గురునానక్ దేవ్ యూనివర్శిటీ జరిగే పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు.

## సర్పంచ్‌లపై కక్ష సాధింపు చర్యలు బాధాకరం

నెక్కొండ, నవంబర్ 4,(ప్రభాతవార్త



తాజా మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాల్సింది పోయి శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచ్‌ల ఉద్యమాన్ని అణచివేయడం సర్పంచ్‌లపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా బాధాకరమని నెక్కొండ మండల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల విషయమై హైదరాబాద్‌కు బయలుదేరిన మండల సర్పంచ్‌లను మార్గ మధ్యలో అక్రమ అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ మేము దొంగలము కాదు, మేము హత్యలు చేయలేదు, ఊరుకోసం చేసిన అభివృద్ధి పనుల విషయమై రావాల్సి బిల్లుల కోసం రిలే నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వ స్పందన లేదు కానీ ఈ రోజు చాలా హైదరాబాద్ ప్రోగ్రాం పెడితే పోలీసులు వచ్చి రాత్రికి రాత్రి ఎక్కడికి అక్కడ సర్పంచ్‌లను అరెస్టు చేసి నెక్కొండ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి శాంతియుతంగా చేపట్టిన కార్యక్రమాలను ఇలా అడ్డుకోవడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్య అని తాజా మాజీ సర్పంచ్‌లు తమ బాధలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసు రవి, అలకుంట సురేందర్, గాదుదుల కుమార్, బాదావత్ రవి, కొర్లపాటి ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి రైతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు పంట రుణాల పంపిణీ చేపట్టారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆర్థిక సంక్షోభం ఉందన్నారు. అయినప్పటికి ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. సంఘంలో 1100 మంది కొత్త సభ్యులకు రూపాయలు 11 కోట్ల రుణాలు మంజూరి అయ్యాయన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణాలు అందిస్తామన్నారు. పంట రుణమాఫీ కాని వారు ఎలాంటి ఆందోళన చెందకూడదన్నారు. అందులో నెలకొన్న చిన్నపాటి సమస్యలను పరిష్కరించి రుణమాఫీ చేస్తామన్నారు. కాగా పాలకవర్గం మరో రెండు నెలల్లో పదవీ కాలం పూర్తి అవుతుందన్నారు. ఇలాంటి సమయంలో ఎలాంటి అవకతవకలు లేకుండా రుణాల పంపిణీ సక్రమంగా జరుగాలన్నారు. సంఘాన్ని ఇబ్బంది పెడితే రైతులు ఊరుకోరన్నారు. పంట రుణాల పంపిణీ నిరంతర ప్రక్రియ అన్నారు. ఎలాంటి వివక్షత లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు.

-ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు....:అనంతరం పాత సొసైటి ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి మాట్లాడుతూ సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం చెప్పిన రూ.500 బోనస్ అందిస్తామన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని శుద్ధిచేసి తీసుకురావాలన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసివో నీరజ, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, చెన్నారావుపేట సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ హరీష్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాని, ఏవో గోపాల్‌రెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశీ, పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యా గోపాల్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ కొరె కుమారస్వామి, సొసైటి సీఈవో చిట్టె రవి పాల్గొన్నారు.



## అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నప్రసాదభిక్ష

గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బ్రహ్మసూత్రంగల శ్రీరామలింగేశ్వరస్వామి (శివాలయం) ఆలయంలో శ్రీధర్మశాస్త్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నప్రసాద బిక్షను ప్రారంభించారు. దాతల సహాయ సహకారాలతో అయ్యప్ప స్వాముల సేవలో ముందుకు సాగుతున్న శ్రీధర్మశాస్త్ర ట్రస్ట్ నిర్వహకులు కట్టా. రమేష్‌స్వామి మాట్లాడుతు హరిహర పుత్రుడు మణికంఠస్వామి మాలధారణ స్వాములకు శ్రీధర్మశాస్త్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 5సంవత్సరాల నుండి దాతల సహాయ సహారాలతో ప్రతియేటా స్వామివారి మండల కాలంపాటు అన్నదాన ప్రసాదభిక్షను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈయేడాది అన్నదానప్రసాద భిక్ష ప్రారంభంన మండల కేంద్రానికి చెందిన ముస్లీం సహోదరి అస్మత్ 35మంది అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నదాన ప్రసాదభిక్ష ఏర్పాటు చేసినట్లు, అస్మత కుటుంబానికి అయ్యప్ప స్వామి కరుణ కటాక్షం ఆశీసులు ఉండాలని స్వామి కోరారు. ప్రతియేటా స్వాముల అన్నదాన ప్రసాదభిక్షలకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప మాలధారణ స్వాములు గజ్జి రామయ్యస్వామి, బేతివేణుస్వామి, స్వాములు, భక్తులు, తదితరులున్నారు.

## ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కోసం కలెక్టర్‌కు వినతి

జనగామ టౌన్, నవంబరు 4 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కోసం సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాకు గ్రీవెన్స్‌ద్వారా ముదిరాజ్ జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు ముప్పిడి మల్లేశ్, యువజన సంఘం జిల్లాకార్యదర్శి పిట్టల సురేష్ లు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు కులానికి సంబంధించి గతంలో జనగామ మండలంలో జనగామ గ్రామంలో సర్వే నంబర్ 53/1లో 8ఎకరాల ప్రభుత్వ భూమిని ముదిరాజుల అభివృద్ధికోసం గతంలో కేటాయించారని, ఆస్థలంలో మా పూర్వీకులు ముదిరాజులు చేప పిల్లల పెంపకం కొనసాగింపుజరిగేదని, నీటి ఎద్దడి తగ్గడం తో పండ్ల వ్యాపారం చేసుకుంటున్నారని, తమకు ప్రభుత్వం కేటాయించిన భూమిని అప్పటి ఎమ్మెల్యే జనగామ జిల్లా ఏర్పాటు వల్ల మినీ స్టేడియంకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈవిషయమై అడగడంతో మాకు వేరే దగ్గర భూమి కేటాయిస్తామని నమ్మించి మోసం చేశారని తెలిపారు. తమ జాతి అభివృద్ధికోసం మండలంలో కానీ, పట్టణంలోని కానీ రెండు ఎకరాల భూమిని కేటాయించాలని వారుకోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ పట్టణ అధ్యక్షుడు కాగితాల అజయ్, నాయకులు చిక్కుడు శ్రీను, గుర్రం సంపత్, నాదాసు క్రాంతి, మైసయ్య, కాటబోయిన రాము, బోయిని ప్రవీణ్ పాల్గొన్నారు.

## గ్రామదీపికల సమస్యలను పరిష్కరించాలి

గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:

గ్రామదీపికలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వీవోల సంఘం జిల్లా కార్యదర్శి చింత మౌనిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా సోమవారం గ్రామదీపికల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఏపిఎం నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లేకుండా నెలనెల వేతనాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు అనిత, చంద్రకళ, నాయకులు తాళ్ళూరి రమా, సురేష్, అరుణ, ఉమా, స్వర్ణలత, సునీత, లత, పద్మ, తదితరులున్నారు.

## పురుగుల మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి

గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:



మద్యానికి బానిసై ఒంటరి జీవితం చేయలేక విరక్తితో పురుగుల మందు సేవించిన వ్యక్తి జిల్లా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషాధసంఘటన మండలంలో సోమవారం జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి చిన్నకిష్టాపురం పంచాయితీ సర్యాన్‌తండా గ్రామానికి చెందిన బాణోత్ రామారావు(32) వివాహం జరిగి ఇద్దరు పిల్లలు సంతానం కాగా మద్యానికి బానిసగా మారి కుటుంబ పోషణ కోసం ఎటువంటి పనిచేయకుండా భార్య, పిల్లలను పట్టించుకోకుండా నిత్యం మద్యం సేవిస్తుండగా భార్య తన పిల్లలను తీసుకొని ఇంటి నుండి వెళ్ళిపొంది. అప్పటి నుండి ఇంట్లో ఒక్కడే ఉంటు మద్యం తాగుతూ ఒంటరి జీవితాన్ని అనుభవిస్తు ఈక్రమంలో ఒంటరి జీవితాన్ని భరించలేక జీవితంపై విరక్తి కలిగి గతనెల31న పురుగుల మందు సేవించగా గమనించిన బంధువులు వెంటనే చికిత్స నిమిత్తం మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతి చెందాడని మృతుడి తండ్రి బాణోత్ కస్నా ధరఖాస్తులో పెర్కోంటు పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కోన్నారు.

## ఇంధిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలి

గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:




ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో వంగూరి పెద్దవెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటి సమావేశంలో వారు మాట్లాడారు. లబ్దిదారుల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా గ్రామసభలను ఏర్పాటు చేసి ఎంపిక చేయాలన్నారు. సామాజిక, ఆర్థిక సర్వేను సమగ్ర సమాచారం ప్రకారం నిర్వహించాలన్నారు. ఖమ్మంలో జరిగే గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గుగులోత్ ధర్మా ప్రథమ వర్ధంతి సభకు అత్యధికంగా సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు గడ్డిపాటి రాజారావు, కందునూరి ఈశ్వరలింగం, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవిందు, మల్లెల నాగమణి, భాగం లోకేశ్వరావు, చింత మౌనిక, చింతబాబు, తదితరులున్నారు.

## నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలి

బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :



నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024-25సంవత్సరానికి డిసెంబరు 4న నిర్వహించబడుతున్న పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలకేంద్రంలోని జడ్పీపాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి కాంప్లెక్స్ సమావేశాలను ఉపయోగించుకోవాలని నిర్దేశించారు. అదేవిధగా పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని ఈసందర్భంగా శ్రీనివాస్ ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటరెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.